

16లో...


## 11 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడుకి ఉరి శిక్ష విధింపు

తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్


నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 15, ఆగష్టు 2025 | 16 పేజీలు


# అధికార యంత్రాంగం.. అప్రమత్తంగా ఉండాలి

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్..

**భువనగిరి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార

16వ పేజీలో..





16వ పేజీలో..

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### కలెక్టర్ హనుమంతరావు

**తుర్కపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త** నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు

2 లో..



# స్వాతంత్ర్య దినోత్సవానికి.. ఏర్పాట్లు పూర్తి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
జిల్లాలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా వహించే విధంగా అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఎందరో మహా నుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం. మూడు దశల్లో జరిగిన స్వాతంత్ర సంగ్రామం లో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకుంటాము. అందులో భాగంగానే నేడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి.

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి వందన స్వీకారం చేస్తారు. 9:31 నిమిషాలకు జాతీయ గీతాలాపన జరుగుతుంది. 9:33 నిమిషాలకు తెలంగాణ రాష్ట్ర గీతాలాపన జరుగుతుంది. 9 గంటల 40 నిమిషాలకు

- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- స్వాతంత్ర సమరయోధులకు సన్మానం
- వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు
- స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేయనున్న అతిథులు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సందేశం ఇస్తారు. 10 గంటలకు స్వాతంత్ర సమరయోధులు, అతిథులతో పరిచయ కార్యక్రమం ఉంటుంది. 10:05 నిమిషాలకు విద్యార్థిని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 10 గంటల 20 నిమిషాలకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేస్తారు. 11:15 నిమిషాలకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శన చేస్తారు. 11:30 నిమిషాలకు కార్యక్రమాన్ని ముగింపు చేస్తారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిపిన పోరాటాలు ప్రాణ త్యాగం చేసిన వారి త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారి ఆశయ సాధనకు ముందుకు సాగేలా ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. 1857 లో ప్రథమ స్వాతంత్ర సంగ్రామం జరిగి దానిలో సిపాయిలు రాజులు ఓటమి పాలయ్యాక 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యాధినేత్రి అయిన తర్వాత దేశం బ్రిటిష్ పాలనలోకి వచ్చింది. స్వాతంత్రం వచ్చేందుకు జరిగిన అనేక ఘట్టాలలో ఎందరో దేశభక్తులు పాల్గొని ప్రాణ త్యాగం చేశారు. సహాయ నిరాకరణ, జలియన్వాలాబాగ్, శాసన ఉల్లంఘన, క్విట్ ఇండియా ఉద్యమాలను చేపట్టారు. జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ ,బాల్, పాల్ , ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, పండిట్ జవహర్లాల్ నెహ్రూ మరెందరో స్వాతంత్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. 1857లో ప్రారంభమైన ఉద్యమం మూడు దశల్లో జరిగే చివరికి 1947 లో ముగిసింది. భారత స్వాతంత్ర పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్రాన్ని ప్రకటించుకుని ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ఈ వేడుక లు దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఘనంగా నిర్వహిస్తారు. దేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ 1947 ఆగస్టు 15 న మొదటిసారిగా ఢిల్లీలోని ఎర్రకోట లాహోరీ గేటు పై జాతీయ జెండాను ఎగరవేశారు. భారత చరిత్రలో సంపూర్ణ స్వాతంత్రం డిమాండ్ చేసిన మొదటి వ్యక్తి హస్రత్ మెహని. 1929 భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పూర్ణ స్వరాజ్ ప్రకటన, భారత స్వాతంత్ర ప్రకటన చేయడం జరిగింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సింగిల్ విండో కార్యాలయాల్లో, బ్యాంకుల్లో, వివిధ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేసి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సూర్యాపేట జిల్లాలో మూడు మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. అధికారులు, ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఆకర్షణంగా ఏర్పాటు చేశారు. స్వాతంత్ర సమరయోధులను సన్మానించనున్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ సూపరిండెంట్ కార్యాలయంలో కూడా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వేడుకల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# 21న మండలానికి సీఎం రాక..?

## ఎమ్మెల్యే జారే

## ఇందిరమ్మ ఇండ్లు సీఎం చేతులు మీదుగా ప్రారంభం

## సీఎం బహిరంగ సభ వేదిక స్థలమును గుర్తింపు





చంద్రుగొండ, ప్రభాతవార్త

ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నట్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు సీఎం రాక కోసం అధికారులు ఉరుకులు పరుగులు పెడుతూ బుధవారం ఉదయాన్నే మండలానికి జిల్లా కలెక్టర్ పర్యటించి బెండల పాడు గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించినారు....మధ్యాహ్నం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా ఎస్పీ రోహిత్ రాజా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు మరియు మండల అధికార పార్టీ నాయకులు, అధికారులు బెండలపాడు గ్రామాలోఉన్న ఇందిరమ్మ ఇండ్లను పురోగతిని పరిశీలించి పూర్తయిన ఇండ్లను సీఎం చేతుల మీదుగా ప్రారంభించే అందుకు ఆ ఇండ్లను ఎంపిక చేసి పరిశీలించినారు అనంతరం సీఎం బహిరంగ సభ వేదిక ను బెండలపాడు గ్రామ శివారు బ్యాంబో వద్ద స్థలం పరిశీలించగా చుట్టూ ఫారెస్ట్ కావడంతో లాండ్ ఆర్డర్ కు ఇబ్బంది. అనుకూలంగా లేనందున మండల హెడ్ క్వార్టర్ లో మార్కెట్ యాడ్ గోడౌను పరిశీలించిగా అక్కడ కూడా అనుకూలంగా లేనందు జాతీయ రహదారి వెంట దామరచర్ల గ్రామ శివారు ఓ రైతు స్థలమును పరిశీలించి ఈ స్థలం అన్ని రకాల అనుకూలం గా ఉన్నందున ఈ స్థలం సీఎం బహిరంగ సభ వేదిక కు అన్ని రకాల బాగుంటుంది అంటూ అధికారులు నాయకులు చర్చించుకుని ఆ స్థలమును ఎంపిక చేసి రేపటి నుండి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించినారు హెలికాప్టర్ దిగేందుకు స్థలమును త్వరలోనే పరిశీలిస్తామన్నారు వీలైనంతవరకు బెండలపాడు గ్రామం లోని ఎంపిక చేయడం వలన సీఎం ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి సభా వేదిక వద్దకు రావడానికి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అనుకూలంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు లాండ్ ఆర్డర్ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు సీఎం ప్రోగ్రాం అఫీషియల్ గా మాకు వస్తే బెండలపాడు గ్రామాన్ని అంతా మా ఆధీనంలో ఉంచుకొని మూడంచెల గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామాన్ని ఎంపిక చేసి.

312 ఇండ్లు లబ్ధిదారులకు మంజూరు చేయగా అందులో 310 ఇండ్లు పనులు ప్రారంభించగా ఇప్పటికే 50 ఇండ్లు స్లాబులేసి దాదాపు పనులన్నీ పూర్తి చేయడంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో బెండలపాడు నిలిచింది అన్నారు దీంతో

ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా వచ్చి ఆయన చేతుల మీదుగా ఇందిరమ్మిండ్లను ప్రారంభించి నునట్లు తెలిపారుతెలంగాణలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసి అశ్వరావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చిన బెండలపాడు ఇందిరమ్మ లబ్ధిదారులు అందరికీ రుణపడి ఉంటా అన్నారు



# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు లొంగుబాటు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:

నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయారు. జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ పజ్రల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గురువారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి 306 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు 4, ఏసీఎంలు 20, పీఎంలు 39, మిలీషియా సభ్యులు 110, ఆర్‌పీసీ మెంబర్లు 35, డీఏకేఎస్, కేఏఎంఎస్‌లు 47, సీఎన్ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగిందని అన్నారు. క్షీణ దశలో ఉన్న మావోయిస్టు పార్టీ భవిష్యత్తును చూసి కిందిస్థాయి క్యాడర్లు పై స్థాయి క్యాడర్ల ఆదేశాలను వ్యతిరేకించి రహస్య ఉద్యమ జీవితం నుంచి బయటకు వచ్చి తమ తమ గ్రామాలకు వెళ్లి కుటుంబాలతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారని, అందులో భాగంగానే ఈ ఏడాది ఇప్పటి వరకు 306 మంది సాయుద దళ సభ్యులు కేవలం ఒక్క భద్రాద్రి జిల్లాలోనే జనజీవన స్రవంతిలో కలిసి తమ కుటుంబాలతో శాంతియుత జీవనం గడుపుతున్నారన్నారు. లొంగిపోయిన వారికి తక్షణ సాయం కింద ప్రతీ ఒక్కరికి రూ.25 వేల చొప్పన రూ.1.50 లక్షలు ఇవ్వడం జరిగిందని, తదుపరి వారి ర్యాంకుల వారీగా మిగతా నగదును, ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంట్లు వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. లొంగిపోయిన వారిలో కుంట ఏరియా కమిటీ కిష్టారం పోలీస్ స్టేషన్ పాములూరు గ్రామానికి చెందిన మడకం లక్మీ, సుస్మాజిల్లాకు చెందిన సోడి భీమీ, బీజాపూర్ జిల్లా పామేడు పీఎస్‌కు చెందిన సోడి రాజీ, మడివి సోనా, మడివి భీమా, మడకం భీమయ్యలు ఉన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని నిరసన

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద షెడ్డును, బాత్రూం సౌకర్యాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు గురువారం నాడు ధర్నా చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్‌లు మాట్లాడుతూ సింగరేణిలో అత్యున్నతస్థాయి అధికారులు ఉండే ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో గత ఐదు, ఆరు నెలల క్రితమే రిప్రజెంటేషన్ చేసి అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎండాకాలం, చలికాలం, మరియు వర్షాకాలంలో సైతం ఉదయం పూట డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద సరైన సౌకర్యాలు లేక కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్పొరేట్ సివిల్ అధికారులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్, వై రాజు, చుక్కయ్య, ఆదిలక్ష్మి, మణెమ్మ, రాజేష్, విజయ్, వెంకటేశ్వర్లు, రాము, ధనలక్ష్మి, రోజా, రాజేశ్వరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంతో కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా

## మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

మునగాల ఆగస్టు 14 ప్రభాతవార్త

మునగాల మండల కేంద్రానికి చెందిన సిరికొండ రాజేష్ ( 40) గడ్డి మందు తాగి మృతి చెందడంతో మృతికి కారకులైన వారిని శిక్షి ంచాలని మృతదేహంతో ప్లైఓవర్ బ్రిడ్జి వద్ద కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్టార్టర్లు మోటర్లు దొంగతనం చేశారని ఆరోపణతో ఫిర్యాదు చేయడంతో గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి రాజేష్ పై కక్ష సాధింపుగా పోలీసులతో విచారణ చేపట్టడంతో మనస్థాపానికి గురై మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. మృతుడు తన మృతికి కారకులమైన వారిపై తన సెల్ ఫోన్ తో వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ చేయడం



జరిగింది. గత కొంతకాలంగా కౌలు భూములు వ్యవసాయం కొనసాగిస్తూ జీవనం గడుపుతున్న రాజేష్ కు దొంగతనం ఆరోపణపై బలంగా విచారణ కొనసాగించడంతో మనస్థాపానికి గురైనట్లు వీడియోలో తెలిపారు. కుటుంబానికి న్యాయం చేసి మృతికి కారకులైన వ్యక్తులపై శిక్షి ంచాలని మృతదేహంతో ధర్నాకు దిగారు. కుటుంబానికి పెద్దదిక్కుగా వ్యవహరించే రాజేష్ మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. గతంలో తన సోదరుడు మృతి చెందడంతో వారి పిల్లలు కూడా రాజేష్ సంరక్షణలోనే పోషిస్తున్నట్లు చెప్పారు. సంఘటన స్థలానికి సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చేరుకొని వారికి సర్ది చెప్పడం జరిగింది. అనంతరం మృతదేహాన్ని గ్రామ పెద్ద ఇంటి ముందు వేసి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు బంధువులకు సర్ది చెప్పడంతో ధర్నాని విరమించుకున్నారు.

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన సిరికొండ రాజేష్ (40) గడ్డి మందు తాగి మృతి చెందిన విషయమై మునగాల చెందిన ఒకరు బరాకత్ గూడెం చెందిన ఇద్దరు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. అందులో ఒకరు వికలాంగుకుమారుడు ఉన్నట్లు తెలిపారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అల్లుగులు పారుతున్న చెరువులు

## .. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు

## .. గ్రామాలన్నీ జలమయం

మేళ్లచెరువు ఆగష్ట్ 14 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో గత మూడు రోజుల నుంచి కుండపోతగా భారీ వర్షాల వల్ల గ్రామాలన్నీ ఎటు చూసినా ఎక్కడ చూసినా జలమయంగా మారిపోయాయి. మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల పెద్ద చెరువు, చిన్న చెరువు, వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులన్నీ పొంగి పొర్లుతూ అలుగులు పారుతు రాకపోకలకు పూర్తి స్థాయిలో అంతరాయం









ఏర్పడింది. కందిబండ సమీపాన మేళ్లచెరువు.. కోదాడ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న పెద్ద బ్రిడ్జిల వ ద్ద నీటి ప్రవాహం ఉధృతమైంది. రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. నల్లబండగూడెం గ్రామపరిధిలోగల బ్రిడ్జి నీటి ప్రవాహంతో కూలిపోయింది. రామా పురం, రేవూరు, హేమ్లతండా గ్రామాలపరిధిలో గల వాగులు, వంకలు ఉధృతంగా రహదారులన్నీ జలమయ్యాయి. ఎర్రగట్టుతండా వద్ద నీటి ప్రవాహంతో రోడ్డు అంతా కోతకుగురై రాకపోకలు స్థంభించాయి. అన్ని గ్రామాల పరిధిలోగల ఇటీవల వేసిన వరిపైర్లు జలమయం అయ్యాయి. నీట మునిగాయి. భారీ వర్షాల వల్ల పాతగోడలు, వెనుకటి రోజుల గోడలు కూలిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను, గ్రామాలను, చెరువులను, ప్రవహిస్తున్న వాగుల ను మండల అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశీలిస్తున్నారు. ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దని, పశువులు, మేకలు, గొర్రెలు మేతకు పొ లాలకు, వ్యవసాయ భూముల వద్దకు వెళ్లకూడదని, పురాతనమైన పాత ఇండ్లలో నివాసం ఉండవద్దని, ప్రయాణాలను రద్దు చేసుకోవాలని, పిల్లలను, చిన్నారులను ఇంటి నుంచి బయటకు పంపవద్దని, ఇంకా రెండు, మూడురోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని అధికారులంతా ప్రజలకు వివరిస్తున్నా రు. అత్యవసర సమయంలో మండలస్థాయి అధికారులకు గానీ, గ్రామ కార్యదర్శులకుగానీ వెంటనే సమాచారం ఇచ్చినట్లయితే అన్ని విధాలుగా ప్రభుత్వ యంత్రాంగం రాత్రింబవళ్లు సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, తహసి ల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్, ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్‌తోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, అన్నిశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పైపులైన్ల నిర్మాణ పరిశీలన

నేరేడుచర్ల ఆగస్ట్ 14 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 74వ రోజు గురువారం అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న మంచినీటి పైపు నిర్మాణపు పనులను మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి పరిశీలించారు, 4వ వార్డులోని శివాలయం రోడ్ ఏరియా నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు, డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని



డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను. ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి మోహన్‌బాబు

హుజూర్‌నగర్ క్రైమ్, ఆగష్టు 14, ప్రభాతవార్త:




సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎస్ఐ గా బి మోహన్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు .ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం తనకు అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అంతకు ముందు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ముత్తయ్య జూన్ 22 న నాగార్జునసాగర్ కు బదిలీ పై వెళ్ళగా అప్పటి నుంచి ఏఎస్ఐ బలరామిరెడ్డి ఇంచార్జీ భాధ్యతల్లోనే అడ్మినిస్ట్రేషన్ నిర్వహించారు. నల్గొండ ఎస్పీ కార్యాలయంలో వీఆర్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు.

## బోనమెత్తిన గంటవారిగూడెం మహిళలు



నేరేడుచర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం గంటవారిగూడెం గ్రామంలో శ్రావణమాసం సందర్భంగాగురువారం గ్రామ దేవత ముత్యాలమ్మకు బోనం ఎత్తుకొని సంప్రదాయ సిద్ధంగా భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు. మహిళలు వేకువజామునే తలంటు స్నానం మాచరించి ప్రత్యేకంగా నైవేద్యంను తయారు చేశారు. అనంతరం కొత్త కుండలో బోనం ఎత్తుకొని మేళతాళాల నడుమ ఊరేగింపుగా తరలివెళ్లి గ్రామదేవతకు మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామం మొత్తం ఒకేసారి బోనాలు ఎత్తుకోవడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో గ్రామస్థులు బండ్ల శ్రీనివాస్, రావుల సత్యం, ఆకుల జగతయ్య, రావుల రాజు, బొమ్మశెట్టి నాగరాజు, నర్సింగోజు మదనచారి, నాగరాజు, రామకృష్ణ, పుల్లయ్య, మహిళలు పాల్గొన్నారు.

## వరదలతో నష్టపోయిన మత్స్యసోసైటీలను ఆదుకోవాలి.

......జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ నీరయ్య

నేరేడుచర్ల ఆగస్టు 14 ప్రభాతవార్త భారీ వర్షాలతో వచ్చిన వరదలకు తీవ్రంగా నష్టపోయిన మత్స్యసోసైటీలను ఆదుకోవాలని సూర్యాపేట జిల్లా మత్స్యసహకార సంఘం డైరెక్టర్, చెరువు సంఘంచైర్మన్ పెరబోయిన నీరయ్య డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిదిలోని ఊరచెరువునుపరిశీలించినసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య పెంపకాలు, అమ్మకాలతోనే జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులకు అకాల వర్షాల కారణంగా చెరువులు నిండి అలుగులు పోయడంతో చెరువుల్లో ఉన్న చేప పిల్లలు, చేపలు మొత్తం వరదకు కొట్టుకపోయాని దీంతో జీవనోపాధి లేకుండా పోయిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించిన విధంగానే మత్స్యసోసైటీలకు కూడా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మత్స్యకార సొసైటీ సభ్యులు ఉన్నారు.

# జల ప్రళయం నడిగూడెంలో అలుగు పోస్తున్న రెండు చెరువులు

### ఎస్సీ, బీసీ కాలనీలు జలమయం
### నిలిచిపోయిన రాకపోకలు
### అప్రమత్తమైన అధికారులు

నడిగూడెం, ఆగస్టు 13, (ప్రభాతవార్త): మండల కేంద్రమైన నడిగూడెంలో వర్షం బీభత్సాన్ని సృష్టించింది. రెండు చెరువును నిండి అలుగు పోస్తున్నాయి. జల ప్రళయానికి జనం నివ్వెర పోయారు. ఎస్సీ, బీసీ కాలనీ లు జలమయమయ్యాయి. ఒక్కసారిగా అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలను అప్రమత్తం చేశారు. నడిగూడెం చౌదరి చెరువు నిండి అలుగు



పోయడంతో వరద బీసీ, ఎస్సీ కాలనీలలో ప్రవహించింది. గృహాల్లోకి వరద నీరు చేరింది. దీంతో ప్రజలు జాగ్రత్తలు తీసుకున్నారు. రాకపోకలకు ఇబ్బంది కలిగింది. నడిగూడెంలో చెరువు అలుగు ప్రధాన రహదారిపై ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్సీ, బీసీ కాలనీలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా దారి మళ్లింపు చర్యలు తీసుకున్నారు. వరద నీరు సారంగేశ్వర చెరువుకు చేరుతుంది. దీంతో చెరువు అలుగు పోసి రహదారిపై ప్రవహిస్తుండడంతో నడిగూడెం నుండి రామాపురం, చాకిరాల, రత్నవరం తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు రాకపోకల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు చేపట్టారు. పలుచోట్ల రహదారు లు కోతకు గురయ్యాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు



పడ్డారు. నడిగూడెం నుండి రత్నవరం వెళ్లే రహదారి మధ్యలో వరద నీరు మళ్లింపు చర్య లు తీసుకున్నారు. బుధవారం రాత్రి రెండు చెరువులు అలుగు పోయ డం ప్రారంభమైంది. గురువారం రాత్రి వరకు కొంత మేరకు వరద ప్రవాహం తగ్గింది. ఎస్సీ, బీసీ కాలనీల ద్వారా ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తున్నాయి. భారీ వాహనాలకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. ప్రధాన రహదారిపై చౌదరి చెరువు అలుగు పోస్తుండడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. జల ప్రళయంతో జనం అతలాకుతలమయ్యారు. తాసిల్దార్ సరిత, ఎస్సై అజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు అధికారులు పరిస్థితిని సమీక్షి స్తున్నారు. గురువారం ఉదయం నుండి వర్షం కురవలేదు. రాత్రి సమయంలో కురిస్తే తిరిగి వరద పెరగనుంది. లేని పక్షంలో శుక్రవారం ఉదయం నాటికి రాకపోకలు పునరుద్ధరణకు అవకాశం ఉంటుంది. నడిగూడెం ఎస్సీ కాలనీలో దున్న అంజయ్య ఇంటి గోడ కూలింది. ఎవరికి ప్రమాదం జరగలేదు. ఎస్సీ కాలనీ లో వీధులపై వరద నీరు ప్రవహిస్తుండడంతో యువకులు వచ్చి వెళ్లే వారికి సహకరిస్తున్నారు. వరద నీటిని దాటించేందుకు చేయూతనిస్తున్నారు. ఇది ఇలా ఉండగా చాకిరాల గ్రామానికి కలవట్టుపై వరద నీరు ప్రవహిస్తుంది. పక్కనున్న వ్యవసాయ భూములు లోకి వరద నీరు చేరడంతో వరి నాట్లు అన్ని నీట మునిగాయి. రత్నవరం సమీపంలో వరి నాట్లు వరద నీటికి మునిగాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. తిరిగి నాట్లు వేసుకోక తప్పదు అంటున్నారు. నడిగూడెం గ్రామ వెలుపల వరద నీరు రహదారిపై ప్రవహిస్తుంది. నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, రామాపురం, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో వరద నీరు వ్యవసాయ భూములపై ప్రవహించడంతో వేసిన నాట్లు అన్ని నీట మునిగి రైతులు బోరున విలపిస్తున్నారు. తిరిగి నాట్లు



వేయాలంటే పెట్టుబడి పెరుగుతుందని రైతులు పేర్కొన్నారు. నష్ట పరిహారము అందజేయాలని సిపిఎం నాయకులు కోరుతున్నారు. మండలంలోని చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. గ్రామాల్లో వీధులన్నీ జలమయమయ్యాయి. బావుల్లో కొత్త నీరు చేరడంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పైపులైన్ల ద్వారా సరఫరా చేసే నీరు కలుషితం కాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని 15 గ్రామాలలో చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. మండలంలో సుమారు 700 ఎకరాలలో వరి నాట్లు నీట మునిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గురువారం పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించడంతో విద్యార్థులు గృహాలకే పరిమితమయ్యారు.

# అలుగు పోస్తే తప్పని అవస్థలు బ్రిడ్జిల నిర్మాణం ఆవశ్యం

నడిగూడెం, ఆగస్టు 14, (ప్రభాతవార్త): మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు చెరువులు అలుగు పోసినప్పుడల్లా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జిల నిర్మాణము చేపట్టాలని కోరుతున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని అంటున్నారు. చౌదరి చెరువు నుండి అలుకు పోస్తే ఎస్సీ, బీసీ కాలనీలు జలమయమవుతున్నాయి. నడిగూడెం ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోతున్నాయి. భారీ వర్షాలు కురిసినప్పుడు రెండు చెరువులు అలుగు పోస్తున్నాయి. దీంతో మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. బ్రిడ్జిల నిర్మాణము చేపడితే తప్ప సమస్యకు పరిష్కారము కనిపించడం లేదు. సారంగేశ్వర చెరువు అలుగు పోయడంతో నడిగూడెం నుండి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రభుత్వాలు, పాలకులు వస్తున్నారు పోతున్నారు తప్ప శాశ్వత పరిష్కారము చూపటం లేదు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. రహదారుల నిర్మాణము చేస్తున్నారు కానీ నడిగూడెంలోని రెండు చెరువుల వద్ద బ్రిడ్జిల నిర్మాణము చేపట్టకపోవడం సమస్యలకు తెర లేపుతుందని ప్రజలు అంటున్నారు. అధికారులు, ప్రజలు అప్రమత్తం కావడంతో వరద తాకిడి నుండి బయటపడుతున్నారు. లేని పక్షంలో సమస్యల వలయంలో చిక్కుకోక తప్పదు. అలుగు పై భాగంలో బ్రిడ్జిలు నిర్మిస్తే రాకపోకలకు అంతరాయం లేకుండా పోతుంది. నడిగూడెం చౌదరి చెరువు అలుగు నుండి నిత్యము మండలంలోని 15 గ్రామాలకు, కోదాడ, సూర్యాపేటకు ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వర్షాకాలము ఇబ్బందులు తప్పడం లేదు. వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం

నడిగూడెం, ఆగస్టు 14, (ప్రభాతవార్త): మండల కేంద్రమైన నడిగూడెంలో చెరువు అలుగు పోసి వరద నీరు ఎస్సీ కాలనీలో గృహాల్లోకి చేరి నిత్యవసర వస్తువులు దెబ్బతిన్నాయి. ఉండేందుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పరిస్థితిని గమనించిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి గురువారం వరద ప్రాంతాన్ని పరిశీలించారు. వరద బాధితులతో మాట్లాడారు. వెంటనే లంజపల్లి భాను కుటుంబానికి 5000 రూపాయలు, దివ్యాంగురాలు దున్న త్రిపాలిని కి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వము, అధికారుల స్పందించి వెంటనే తాగునీరు, భోజన సదుపాయము కల్పించాలని వరద బాధితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ ఎస్ రావు, వనస నాగేశ్వరరావు, సరికొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు మృతికి సంతాపం

నడిగూడెం, ఆగస్టు 14, (ప్రభాతవార్త): కరివిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణబోతు వెంకటరెడ్డి మృతి బాధాకరమని శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు గురువారం వెంకట రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు పార్టీకి గ్రామానికి వెంకట్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు మండల పార్టీ అధ్యక్షులు బూతుర్కారి వెంకటరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ చింతలకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ఉపాధ్యక్షులు దున్న శ్రీను, మాజీ సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ,సురేందర్ రెడ్డి ,నలినిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను, నాగేశ్వరరావు , నాగయ్య, విజయ్, దినేష్, శ్రీకాంత్ నివాళులర్పించారు.




## నష్టపరిహారం మంజూరు చేయాలి



నడిగూడెం, ఆగస్టు 14, (ప్రభాతవార్త): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వరి నాట్లు, పొలాలు వరద తాకిడికి నీట మునిగాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి 40000 రూపాయల నష్టపరిహార ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నడిగూడెం, వేణుగోపాలపురం, బృందావనపురం,కరివిరాల, కేశపురం, రామచంద్రాపురం గ్రామాలలో నీటిలో మునిగిన పంట పొలాలను గురువారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో వందల ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగాయని అధికారులు పంట పొలాలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపి ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో అలుగు పోసి ఎస్సీ,బీసీ కాలనీలు నీటిలో మునిగిపోయాయని నీటిలో మునిగిపోయిన కాలనీలను వాగును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పరిశీలించి 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని శాశ్వత పరిష్కారంగా వరద నివారణ కొరకు బ్రిడ్జిలు నిర్మించి వాగు నిర్మాణ పనులు చేపట్టాలని సత్యనారాయణ కోరారు.

## స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి



కోదాడ, ఆగస్టు 14, (ప్రభాతవార్త): 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నారాపూరాజు రామచంద్ర రావు పిలుపుమేరకు స్థానిక బిజెపి నాయకులు గురువారం స్థానిక స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు. కోదాడ మొదటి గ్రామపంచాయతీ సర్పంచ్ స్వాతంత్ర సమరయోధుడు గుడుగుంట చిన్నప్పయ్య, కోదాడ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు అక్కిరాజు వాసుదేవరావు లకు ఘన నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల చిన్నప్పయ్య గారి విగ్రహానికి, స్థానిక బస్టాండ్ ముందు గల వాసుదేవరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ మాట్లాడుతూ అప్పయ్య , వాసుదేవరావ్ లు ఆనాడు కోదాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారని,,గాంధేయవాద సిద్ధాంతలతో ఈ నియోజకవర్గంను అభివృద్ధి చేశారని, వారి ఆశయాలను, ఆదర్శాలను పాటిస్తూ బీజేపీ కార్యకర్తలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు పాటుపడుతూ ముందుకు వెళ్లడమే వారికి ఇచ్చే ఘన నివాళులన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు గోదేశి లక్ష్మణ్ , వనం నాగేశ్వరరావు, పైడిమర్రి సతీష్, ఒరుగంటి పురుషోత్తం , ఇరుకుల్ల చెన్నకేశవరావు , చింతకుంట్ల సతీష్ , దేవరశెట్టి సత్యనారాయణ , అంబటి సుధాకర్ రెడ్డి , గుంటుకుంట్ల శ్రీనివాస్ , జెల్లా జనర్దన్, ఈశ్వర్ రావు, నాగేంద్ర చారి, మునగాల శ్రీనివాస్, భాగ్యరాజ్, హనుమంతరావు, కొండ్రు రవి, పిడతల శంకర్, వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

*అనంతగిరి ఆగష్టు 14 ప్రభాత వార్త:*

కోదాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం మండల నాయకులు కోదాడ పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేయించి సంబురాలు జరుపుకున్నారు.ఆయన ఆయురారోగ్యాలతో నిండా నూరేళ్ల జీవించాలని ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవజ్ఞులు,పేదల బంధువుడు ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలిచే నాయకుడు మల్లయ్య యాదవ్ అని అన్నారు ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా బొల్లం మల్లయ్య యాదవ్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు.రాబోయ్యే రోజుల్లో కోదాడ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, మట్టపల్లి పుల్లయ్య గౌడ్,మట్టపల్లి సైదులు,భూక్యా బోస్, గరిడేపల్లి సైదులు,పోరాళ్ళ సత్యనారాయణ,కంటు శ్రీకాంత్,కాకాని వెంకటేశ్వరరావు,కిషన్,యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## అలుగు పోస్తున్న గురప్ప వాగు



*మునగాల ఆగష్టు 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాడ్వాయిలో గురప్ప వాగు అలుగు పోస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం, గణపవరం, నరసింహుల గూడెం,రేపాల విజయరామపురం, తాడువాయి,నేలమర్రి గ్రామాలలోని చెరువులు నిండుకుండలా మారాయి. కొన్ని చెరువులు అలుగులు పోస్తున్నాయి. దీంతో చెరువు కింద సాగుచేసిన వరి పంటలు మునిగిపోయాయి. సుమారు 196ఎకరాలలో నష్టం వాటిల్లి ఉండవచ్చని వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కాగా మండలంలోని రేపాలా, కలుకోవా గ్రామాలలోని చెరువులు పూర్తిస్థాయిలో నిండడంతో పొంగి అలుగు పోస్తున్నాయి. వర్షాలు తగ్గిన తర్వాత పంట నష్టం ఏ మేరకు జరిగిందో అంచనా వేయడానికి వీలుంటుందని వ్యవసాయ అధికారి బి. రాజు తెలిపారు. మండలంలో వర్షంతో పాక్షి కంగా పూర్తిగా ఎలాంటి ఇండ్లు దెబ్బతినలేదని తాసిల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. వర్షాల కారణంగా మండల ప్రజలు వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## విశ్వవిద్యాలయ ప్రగతికి,ప్రతిభకు పరిశోధనలే ప్రమాణాలు..



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగష్టు 14*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం పరిశోధక విద్యార్థిని వాణి గాయత్రి ,ఎంబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థిని సనా కౌసర్లు " ప్రభుత్వ వైద్య సేవలలో సిబ్బంది వారి పని ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు " పై పరిశోధించి స్కోపస్ మరియు వెబ్ ఆఫ్ సైన్స్ లో గుర్తింపు పొందిన"ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్ "జర్నల్లో ప్రచురితమైనందున ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తన కార్యాలయంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పరిశోధన పై మక్కువ జిజ్ఞాసను కలిగి సామాజిక స్పృహ కలిగిన అంశాలను ఎంచుకోవాల్సి న అవసరం ఉందన్నారు.విశ్వవిద్యాలయ ప్రగతి ప్రతిభకు పరిశోధనలు కొలమానమని,యువ పరిశోధకులుగా ప్రామాణికమైన జర్నల్లో పరిశోధన పత్రం ప్రచురణ ఎంజీయూకు సైతం గొప్ప అంశంగా ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు సహకరించిన అధ్యాపకులు డా॥సురం శ్వేత, డా॥రమేష్‌లను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి,ఆచార్య సరిత, డా॥సబీనా హరాల్డ్, డా॥సురేష్ రెడ్డి , డా

## ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలు దోహదం



*కోదాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:*

ఒత్తిడి నుంచి బయటపడేందుకు,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ లు అన్నారు. గురువారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ క్రీడా పోటీలను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం,స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, సెక్రటరీ రామకృష్ణ, గేమ్స్ సెక్రటరీ రమేష్ బాబు, న్యాయవాదులు గట్ల. నరసింహారావు, శరత్ బాబు, కోదండపాణి, రహీం, చలం, సీతారామరాజు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వరదల పరిస్థితి మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

*నడిగూడెం, ఆగస్టు 14, ప్రభాతవార్త:*

రాష్ట్ర మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశం మేరకు నడిగూడెంలో ముంపునకు గురైన ఎస్సీ,బీసీ కాలనీ ముంపు ప్రాంతాలను పిసిసి డెలికేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు గురువారం సందర్శించారు. లోతట్టు ప్రాంతాలను, మునిగిన ఇళ్ళను, వరద నివారణ చర్యలను పరిశీలించారు. వరదల తీవ్రతను, ముంపు పరిస్థితిని రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకొని ప్రజలకు అండగా ఉంటామని ఉత్తమ్ దంపతుల పక్షాన బాధితులకు హామీ ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దున్న లింగయ్య, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*మునగాల ఆగష్టు 14 ప్రభాతవార్త*

ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయహో మనోహరి కోరారు.గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని కలకోవ గ్రామంలో వైద్యాధికారి వినయ్ కుమార్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వైద్య సిబ్బంది ముందస్తు గా జ్వర పీడితులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. జ్వర పీడుతుల గృహాలను సందర్శించి జాగ్రత్తలు చెప్పారు.సాధారణ జ్వరాలు తొమ్మిది మంది కి వచ్చినట్లు తెలిపారు. మాత్రలు పంపిణీ చేసి జాగ్రత్తలు చెప్పారు. డ్రై డే, చేసి దోమ లార్వాలను తొలగించాలన్నారు.గ్రామపంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది .ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు . పూల కుండీలు , డ్రమ్ము లు, టైర్లు, కొబ్బరి బొండాలు, చెత్తను తొలగించాలని గాబులలో నీటి నిల్వలు వారానికి ఒక్క సారి శుభ్రపరచుకొని దోమల వ్యాప్తిని నివారించాలని తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను జిల్లా వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి సి ప్రోగ్రాం ఆఫీసర్ అశ్రిత ఎంపీడీవో రమేష్ దీనదయాళ్, హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, ఏం పి ఓ నరేష్, సురేందర్, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ , ఏఎన్ఎంలు నాగమణి, నరసమ్మ, పద్మ ,శాంతమ్మ,, కార్యదర్శి సైదులు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం.

*కోదాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులోని ఎన్ఎస్పీ కాలువలో గుర్తుతెలియని ఒక పురుషుని మృతదేహం లభ్యమైనట్లు రూరల్ పోలీసులు గురువారం తెలిపారు. 40 నుండి 45 సంవత్సరాలు మధ్య ఉండి కాపుగల్లు గ్రామ శివారు లో విళీశ కాలవలో కంప చెట్లకు అడ్డపడి ఉండి శవం ఉబ్బి కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నట్లు తెలిపారు. తెల్లని చొక్కా నల్లని లోయర్ ధరించి ఉన్నాడన్నారు. కాపుగల్లు గ్రామ కార్యదర్శి వెంకటనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాయుగుండంతో వణుకుతున్న కోదాడ పట్టణంలోని పలు కాలనీలు జలమయం



*. .కోదాడ ఆగష్టు 14 ప్రభాతవార్త:*

బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కోదాడ నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతుండగా, పట్టణంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. కోదాడ, అనంతగిరి, చిలుకూరు మండలాల్లోని వాగులు పొంగిపొర్లుతుండగా ఇప్పటికే వేసిన నార్లు నీట మునిగాయి. ఇప్పటికే



జిల్లా అధికారులు సూర్యాపేట నల్లగొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు.లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తుండగా,ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్పితే ప్రయాణాలు చేయవద్దని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి సూచించారు. పట్టణంలో కురిసిన కుంభవృష్టి కి లోతట్టు ప్రాంతాలలో ఉన్న శిరిడి సాయి నగర్, తులసి టౌన్షిప్ ,పలు కాలనీలు జలమయమయ్యాయి. తమ్మర బండ పాలెం వాగు బ్రిడ్జికి సమాంతరంగా పొంగిపొర్లుతుంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. మున్సిపల్ అధికారులు బుధవారం రాత్రి అప్రమత్తమై శిరిడి సాయి నగర్, తులసి టౌన్షిప్ లలోని పలువురిని ప్రొక్లైలతో మైదాన ప్రాంతానికి తరలించారు. పునరావాసం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను ఇళ్లకు పంపించారు. కోదాడ పెద్ద చెరువు పొంగుతుండడంతో. అనంతగిరి కోదాడ రహదారి పై వరద ఉధృతికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. హుజూర్నగర్ వెళ్లే రహదారిలో బ్రిడ్జి పొంగిపొర్లుతుండడంతో శ్రీమన్నారాయణ కాలనీవాసులు తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అంతర్గంగ వాగు పొంగిపొర్లుతూ ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.కోదాడ డివిజన్లోఎడతెరిపిలేని వర్షంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అధికా రులను అప్రమత్తం చేశామని ఆర్డీవో సూర్యనారాయణ స్పష్టం చేశారు.

## దహన సంస్కారాలకు మహిళా సంఘాల ఆర్థిక సహాయం....

*...కోదాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:*

ఒక పేద వృద్ధురాలు దహన సంస్కారాలకు స్థానిక సమ భావన మహిళా సంఘాలుఆర్థిక సహకారాన్ని అందించాయి. మున్సిపల్ పరిధిలోని 34 వార్డులో కొత్తపల్లి లక్ష్మమ్మ అనే వృద్ధురాలు గురువారం మృతి చెందగా, ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు వార్డులోని సమభావన సంఘాల మహిళలు , ప్రజలు ఆర్థిక సహాయం చేసి మృతురాలి భర్త కొత్తపల్లి ముత్తయ్యకు 8850 ఆర్థిక సహాయం అందజేసినట్లు మహిళా సంఘాల సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ చెరుకుపల్లి అఖిల, గంధం రాణి ,సూరపల్లి సత్య కుమారి, మహిళా సంఘాల నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం యాదగిరి, కాంపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషణ ట్రాక్ యాప్ నమోదు చేస్తున్న సూపర్వైజర్

*మునగాల ఆగష్టు 14 ప్రభాతవార్త*

మునగాల అంగన్వాడి కేంద్రం 4 ఆధ్వర్యంలో పోషణ ట్రాక్ యాప్ ను అంగన్వాడి సూపర్వైజర్ బెజవాడ సరిత నమోదు చేశారు. ప్రభుత్వం నుండి అందించే పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం పై యాప్ లో నమోదు చేయాలన్నారు. ఆరు సంవత్సరాల లోపు అందించే పిల్లల యొక్క వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ యాప్ లో ఫోటోతో ఈ కేవైసీ యాప్ తో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఆమె వెంట అంగన్వాడి టీచర్ గన్నారపు. సంధ్య రాణి పాల్గొన్నారు.

# చండూరు లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బిజెపి ధర్నా




**చండూరు,14ఆగష్టు,ప్రభాతవార్త:** చండూరు మున్సిపల్ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు అస్తవ్యస్తంగా,నిర్లక్ష్యంగా చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని,మున్సిపల్ కేంద్రంలో నెలకొన్న సమ్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం బిజెపి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంముందు ధర్నా చేసి,మున్సిపల్ కమీషనర్ మల్లేశంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాన రహదారులపై మురికినీరు నిలవడం,డ్రైనేజీలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లడం,దోమలవల్ల డెంగ్యూ,మలేరియా విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.వీధుల్లో ముళ్లపొదలు పెరిగాయని,కుక్కల బెడద.వాటర్ ట్యాంకు శుభ్రం చేయకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని అన్నారు.మంచినీటి ట్యాంకు శుభ్రం చేయకపోవడంతో ఆ నీరు తాగిన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.దోమలనివారణ చర్యలు తీసుకోవాలన్నారు.వీధిలైట్లు వెలగకపోవడంతో అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం,పలు వీధుల్లో మంచినీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడటం,తదితర ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసిమోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులుగౌడ్,బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న,జిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి సామ వెంకట్‌రెడ్డి,జిల్లా ఎస్సీమోర్చా కార్యదర్శిఇరిగి ఆంజనేయులు,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమ శంకర్,ఉపాధ్యక్షుడు కోమటి ఓంకారం, చేనగోని శేఖర్,వల్లగొని చంద్రమౌళి,పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్,దోటి కిరణ్,పార్టీ కార్యదర్శులు వీరమల్ల రామ్‌శెట్టి,మర్రి నరేష్,బూత్ అధ్యక్షులు తోకల రవీందర్,,చిట్టిపోల వెంకటేశం,బోయపల్లి కిరణ్;పున్న అరుణోదయ,దోటి నరేష్,నకిరేకంటి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మనిషి ప్రాణంకంటే...వీధికుక్కల ప్రాణమే ముఖ్యమా...



**చండూరు,14ఆగష్టు,ప్రభాతవార్త:** వీధికుక్కలబారినపడి తెలంగాణ అంతటా పసిపిల్లలు మొదలుకొని వృధ్ధులవరకు ఎందరో కుక్క కాటుకు బలైపోతు న్నారని, రాష్ట్రంలో రోజురోజుకూ కుక్కకాటు మరణాలు పెరిగిపో తున్నా ప్రభుత్వానికి పట్టింపులేకుండా పోయిందని మనిషి ప్రాణంకంటే వీధికుక్కల ప్రాణమే ముఖ్యమా...అని సమాచారహక్కు చైతన్యవేదిక రాష్ట్రఅధ్యక్షుడు కాసాల వెంకట్‌రెడ్డి అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సృష్టిలో అన్ని ప్రాణుల్లోకెల్లా మనిషి ప్రాణం అత్యంత విలువైనదని,మనిషి ప్రాణానికి ముప్పుతెచ్చే ఏ ప్రాణినైనా నివారించాల్సిందేనని అన్నారు.కాగా వీధుల్లో వీధికుక్కలు వీరంగాన్ని,కుక్కకాటుకు గురై రోధిస్తున్న బాధిత కుటుంబాలను అద్దాల మేడలో ఉండే జంతుప్రేమికలు కళ్లుతెరిచి చూడాలన్నారు.

## రెయిన్‌బో పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కొండమల్లేపల్లి,14ఆగష్టు,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులోగల రెయిన్‌బో ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు రాధా కృష్ణుల వేషధారణలతో,నృత్యాలతో అందరినీ అలరించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఆనందరెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మరహస్యాన్ని,గోవర్ధనగిరి ఎత్తిన విధానం, చిన్నతనంలో కృష్ణుని అల్లరి చేష్టలు,వెన్నదొంగిలించిన విధానం,నవరత్నాలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ వేడుకల్లో ఉట్లు కొట్టే కార్యక్రమంతో ముగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫర్వీన్ సుల్తానా,బాలయ్య,యశ్వంత్,సుష్మ,శ్రీలత, శైలజ,నాగమణి, కళ్యాణి,విజయలక్ష్మి,నికిత,కీర్తి చందన,ధనమ్మ,ధనలక్ష్మి,సరిత,ఎఫ్సిబా, అనంతలక్ష్మి,ఉమా మహేశ్వరి,సువర్ణ,మాధవి,సుజాత,శోభారాణి,సిహెచ్ శోభారాణి,సరస్వతి, స్వాతి, లలిత, కావ్య, సంధ్య,డాన్స్‌మాస్టర్ చిన్న,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా....

**మర్రిగూడ,14ఆగష్టు,ప్రభాతవార్త:**



79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేందర్‌నాయక్,జిల్లా ఓబిసి అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,గ్యార గోపాల్,పందుల రాములుగౌడ్,గ్యార యాదగిరి,మండల సీనియర్ నాయకులు కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి రాకొండ ప్రదీప్‌రెడ్డి,ఆంగోత్ భాస్కర్‌నాయక్,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శివన్నగూడెంలో ఘనంగా పెద్దమ్మ బోనాలు



**మర్రిగూడ,14ఆగష్టు,ప్రభాతవార్త:** శివన్నగూడెం గ్రామంలో పెద్దమ్మ అమ్మవారికి బోనాలు గురువారం గ్రామప్రజలు విశేషంగా నిర్వహించారు.మహిళలు సంప్రదాయ వేషధారణలో,తలపై అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా పెద్దమ్మగుడి చేరారు.డప్పు,కట్టెలతాళం,మృదంగాల నాదం,జానపద గీతాల మద్య భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.గ్రామ యాదవసంఘం పెద్దలు,యువతులు,చిన్నారులు అందరూ ఉత్సవ వాతావరణంలో మునిగిపోయారు.సాయంత్రం హారతులతో కార్యక్రమం ముగిసింది.ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 13**



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులంతా ఉత్సాహంగా అమ్మవారి బోనాల జాతరలో పాల్గొన్నారు.గ్రామస్థులంతా పాల్గొనడంతో ఊరి పండుగ వాతావరణం సంతరించుకంది.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,గ్రామస్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయకులు,గ్రామపెద్దలు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కట్ట ఊషయ్య మృతి బాధాకరం..




**చండూరు రూరల్,14ఆగష్టు,ప్రభాతవార్త:** సిపిఐ సీనియర్ సభ్యుడు,సిపిఐ కస్తాల గ్రామ మాజీ కార్యదర్శి కట్ట వెంకన్న తండ్రి కట్ట ఊషయ్య అకాలమరణం చాలా బాధాకరమైన విషయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అన్నారు.గురువారం కస్తాల గ్రామంలో మృతుడు ఊషయ్య మృతదేహాన్ని సందర్శించి,పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన వెంట సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు దోటి వెంకన్న,గంటా రమేష్,సిహెచ్ ఊషయ్య,ప్రజాపక్షం రిపోర్టర్ కర్నాటి వెంకటేశం,కట్ట నరసింహ,సైదులు,పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖడిస్తున్నాం...



**కొండమల్లేపల్లి,14ఆగష్టు,ప్రభాతవార్త:** పోడుభూముల పట్టాకోసం ఉద్యమిస్తున్న కొమురంభీం,ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచినందుకు బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తోసహా ఇతరనాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్‌పార్టీ నాయకుడు రమావత్ రమేష్‌నాయక్ అన్నారు.రైతుల పక్షాన పోరాడుతున్నవారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమన్నారు.పోడు రైతులను వేధించడం ఆపి,వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని,కుట్రపూరిత అరెస్టులను మానుకుని, పోలీసుల అదుపులోఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తోసహా బిఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ,ప్రజలపక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గరలోనే ఉందని,ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడం చేతకాక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ,వారివేసిన ఓట్లతో ముఖ్యమంత్రి అయ్యి,వారిమీదనే పగసాధిస్తున్నటువంటి పనికిమాలిన అవగాహనలేని ఈ ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలన్నారు.

## పలు వివాహ వేడులకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



**మర్రిగూడ,14ఆగష్టు,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలో జరిగిన పలు వివాహ వేడుకలకు గురువారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. మర్రిగూడలోని భారత్‌గార్డెన్స్‌లో గ్రామానికి చెందిన పంతంగి శ్రీనివాస్‌గౌడ్ కుమార్తె వివాహానికి,ఖుదాబక్షిపల్లి గ్రామానికి చెందిన దూసరి బాలరాజు కుమార్తె వివాహానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్,జిల్లా నాయకులు,చెరుకు లింగంగౌడ్,మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,మర్రిగూడ పిఏసిఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్,వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్,పానుగోటి దేశ్‌ముఖ్,విద్యార్థి సంఘం నాయకులు సుంకరి మల్లేష్‌గౌడ్,వనమాల మహేష్,హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## అలుగు పోస్తున్న డిండి ప్రాజెక్ట్

డిండి, ఆగస్టు 14, ప్రభాతవార్త,



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు దుందుభి వాగు పెద్ద ఎత్తున ప్రవహిస్తున్నడంతో గురువారం రోజున దిండి డ్యాం అలుగు పోస్తున్నది. ప్రాజెక్టు నీటిమట్టం 35.9 ఈంచులు ఉందని ఎగువ నుంచి ఇన్ఫ్లో 4200 క్యూసెక్కులు ప్రాజెక్టులోకి వస్తుందని దిగువకు 4200 క్యూసెక్కులు అవుట్ ఫ్లో వెళ్లి సాగర్ జలాశయంలో కలుస్తుంది మూడు నుంచి నాలుగు రోజుల వరకు ఈ రకంగా ఆలుగు పోస్తదని వర్షాలు ఎక్కువగా ఉండడంతో దుందుభి వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని ఇరిగేషన్ ఏఈ పరమేష్ తెలిపారు.

## బూరుగు అంజన్న స్ఫూర్తితో కార్పొరేట్ విధానాలపై ఉద్యమిద్దాం



కట్టంగూర్,ఆగస్టు 14, ప్రభాతవార్త,

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, న్యూడెమోక్రసీ నాయకుడు బూరుగు అంజన్న 22 వర్ధంతి సభని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండలంలోని ఈదులూరులో బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ ఆవిష్కరించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి బూరుగు అంజయ్య విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జి రవి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ అంజన్న భూమి,భుక్తి,విముక్తి పోరాటంలో నిజాం నవాబు, రజాకార్లకు వ్యతిరేకంగా మట్టిమానుషులను తట్టిలేపి ఉక్కుమనుషులుగా మార్చి,బాంచెన్ దొరా నికాల్మొక్త అన్నా చేతులతోనే బందూకులు పట్టించి పోరాటలవైపు నడిపించాడని అంజన్న చరిత్ర మరువలేనిదన్నారు. ఎర్రజెండా వెలుగులో దున్నేవానికే భూమి నినాదంతో జరిగిన నక్సల్బరీ ఉద్యమవైపు నిలబడి రైతు కూలీలను ఐక్యం చేశాడన్నారు. అంజన్న స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలని అన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తుందని, దుయ్యబట్టారు. కార్పొరేట్ కు రాయితీలు ప్రజలపై పన్నుల బారాలతో దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ఈ సభలో ఈదులూరు గ్రామ మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ నాయకులు బూరుగు సత్తయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడోజూ వెంకటేశ్వర్లు, బివి చారి, బండారి వెంకన్న, సిలువేరు జానయ్య, రావుల లింగయ్య, వేముల శంకర్, బూరుగు లక్ష్మమ్మ, బొబ్బలి పార్వతమ్మ, తాలూకా ఎంకన్న, జానపాటి దేవయ్య, పెరక శారద, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధాలు ఐక్యతకు ప్రతీక శ్రావణ వనభోజనాలు

నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 14

అనుబంధాలకు,ఎక్యతలను పెంపొందిస్తూ అందరిలో ఆనందోత్సాహాలను నింపడానికి వనభక్షజనాలు ఎంతగానో ఉపకరిస్తాయని మన సమాజంలో సమ్మకం.మన పూర్వీకులు ఏర్పరిచిన ఈ సాంప్రదాయంను కొనసాగిస్తూ భావితరాలకు అందిస్తున్నారు గ్రామాలలోని ప్రజలు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా వనవాసం వెళ్ళి ప్రకృతి వనదేవతలకు మొక్కులు చెల్లించారు.బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి, మాజి 1వ వార్డు సభ్యులు బాషపాక రవికుమార్ కుటుంబ సభ్యులు,గ్రామస్థులు వనభోజనాలకు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రకృతి వనదేవతలకు బోనం పెట్టి వనదేవతలకు మొక్కు తీర్చి కుటుంబ సభ్యులు ఆనందదంగా గడపడం జరిగింది. ఈ మొక్కులు చెల్లించడం వలన ప్రకృతి పరవశించి పాడి పంటలు పండించి ప్రజలను కాపాడేందుకు వనదేవతలు కరుణిస్తారనే ఆచారం పూర్వం నుంచి వచ్చిన సంప్రదాయం వలన ప్రతి గ్రామంలో ఈ సమయంలో ఇలాంటి కారక్రమాలు జరుగుతుందని నమ్మకం.

## కంఠమహేశ్వర స్వామి సూర మాంబాదేవి ఆలయానికి విరాళం..

ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 14

ఈరోజు తాటికల్ గ్రామం గౌడ సంఘం ఆహ్వానం మేరకు ఆత్మీయ కుటుంబ సభ్యులైన గౌడ్స్ సోదరీ సోదరీమణుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి సూరమంబాదేవి కళ్యాణ మహోత్సవ సందర్భంగా కంఠమహేశ్వర స్వామిని సురమాంబ దేవిని దర్శించుకుని గుడి నిర్మాణ నిమిత్తము పదివేలరూపాయలు విరాళంగా అందజేసిన దైద రవీందర్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,ఈ కార్యక్రమంలో తాటికల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు జ్యోతిబాసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజి, చనగాని నాగరాజు గౌడ్, నర్సింగ్ ,మహేష్ గౌడ్, మాధగోని రవీందర్ గౌడ్, చనగాని సుధాకర్, నూకల జానయ్య, చనగాని జానయ్య, సిరికొండ శివాజీ, పోలగానిశ్రీనివాస్ ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబిడ్డకు డాక్టరేట్ పట్టా....!!

ప్రభాత వార్త కేతేపల్లి, ఆగస్టు 14



ఉస్మానియా యూనివర్సిటీ నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఓ రైతు బిడ్డ డాక్టరేట్ సాధించారు, మండలంలోని కోర్లపహాడ్ గ్రామానికి చెందిన వంటేపాక దేవదానం శారమ్మల చిన్న కుమారుడు వంటపాక గణేష్ వ్యవసాయ పనులలో తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటూ విద్యాభ్యాసమంతా గ్రామీణ ప్రాంతాల్లో చదివి ఉత్తమ ఫలితాలు సాధించారు, వ్యవసాయ కుటుంబంలో పుట్టిన గణేష్ ఉన్నత విద్య సాధించాలని లక్ష్యంతో హైదరాబాద్ వెళ్లారు ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ బోడ హద్యా ఆధ్వర్యంలోఅధునికత టెక్నాలజీ కలిగిన ఇంజన్లలో బయో ఫ్యూయల్స్ వినియోగంపై పరిశోధనలు చేసి, మంచి ఫలితాలను సాధించారు,వీరూ చేసిన నాలుగు పరిశోధన పేపర్లు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించ్నడ తో ఈ కృషికి గుర్తింపుగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపక బృందం గణేష్ కు డాక్టరేట్ పీహెచ్.డి. పట్టా ప్రదానం చేసింది. ఈ సందర్భంగా గ్రామ కుటుంబ సభ్యులు, మిత్రులు, గురువులు, సహచరులు గణేష్ ను అభినందించి సత్కరించారు.

## దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యం

కట్టంగూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త,

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ కట్టంగూర్ మండల శాఖ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అయిటిపాములలో హర్ ఘర్ తిరంగ్ యాత్ర, జాతీయ జెండా వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్, జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ లు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి దేశ ప్రయోజనాలే ముఖ్యమని యువతీ, యువకులు, ప్రతి ఒక్కరు దేశం పైన జాతీయ భావాన్ని పెంపొందించుకోని, దేశ వ్యతిరేక శక్తులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. ఈకార్యక్రమంలో బూత్ ప్రెసిడెంట్ జూలూరి నాగరాజ్, పబ్బు వినయ్, గ్రామస్తులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాల అమ్మవారి బోనాలు

కట్టంగూర్, ఆగస్టు 14, ప్రభాతవార్త,



మండల కేంద్రమైన కట్టంగూర్ తో పాటు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల ప్రజలు గురువారం ముత్యాలమ్మతల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి ముక్కులు చెల్లించుకున్న ప్రజలు



..!!ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 14

ఈరోజు కేతేపల్లి గ్రామ దేవత అయినటువంటి ముత్యాలమ్మ తల్లి పండుగను ప్రజలు బోనం సమర్పించుకొని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది,ఈ వేడుకలలో యువత, గ్రామ పెద్దలు సంస్కృతిక కార్యక్రమాలు డాన్సులు, డీజే,చప్పుడు తోటి ముత్యాలమ్మ తల్లి గొప్పతనాన్ని చాటి చెప్పడం జరిగింది,కేతేపల్లి అమ్మవారి ప్రత్యేకత అమ్మవారికి బోనం సమర్పించడం, అమ్మవారి దర్శనం వల్ల కోరిన కోరికలు తీరుతాయి అని గ్రామ ప్రజల నమ్మకం,ఈ కార్యక్రమానికి పూజారులుగా కుమ్మరి వాళ్లు ఉండడం విశేషం, రైతుల పంటలు బాగా పండాలని వారి ఎడ్లబండ్లకు, ట్రాక్టర్లకు పూజలు నిర్వహించుకోవడం జరిగింది, లక్ష సాధనలో అమ్మవారు ముందుండి నడిపిస్తారు, వర్షాకాలంలో వచ్చే అంటూ వ్యాధుల నుండి కూడా ముత్యాలమ్మ తల్లి రక్షిస్తుందని ప్రజల నమ్మకం, ముత్యాలమ్మ తల్లికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో పెద్దలు మాజి జెడ్ పి టి సి, శివాలయం గౌరవ అధ్యక్షులు వెంకట నర్సయ్యయాదవ్, శివాలయ చైర్మన్ జేజయ్య, జోగి రెడ్డి. మాజీ సర్పంచ్ ముత్తమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాన్ రెడ్డి, భయ్యా ముత్తయ్య, అలుగుబెల్లి మహేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.

ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 14



అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఅన్నారు, గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని ముత్యాలమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు,ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ ౘైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, ముత్యాలమ్మ తల్లి ఆలయ ౘైర్మన్ పన్నాల రఘువరెడ్డి, పాస్ ౘైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మరో సారీ మానవత్వం చాటుకు సుల్తాన్



శాలిగౌరారం .ప్రభాతవార్త .ఆగస్టు 14

శాలిగౌరారం మండల పరిధి లోని ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన జిల్లోజు .పూలమ్మ జిల్లోజు. రాములు పుట్టుకతోనే మూగవారు అక్క తమ్ముళ్లయిన వీరికి ఇప్పటివరకు ప్రభుత్వ పెన్షన్ మంజూరు కాలేదు చిన్న గృహంలో వెలుతురు గాలి సదుపాయం లేకపోవడంతో దోమల బెడద తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పూటగడమే కష్టంగా మారిన ఈ కుటుంబ పరిస్థితిని గమనించి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుల్తాన్ ఎల్లయ్య ముందుకు వచ్చి వారికి సహాయంగా 50 కిలోల బియ్యం ఒక సీలింగ్ ఫ్యాన్ చార్జింగ్ లైట్లు అందజేసి తను మరోసారి మానవత్వాన్ని చాటుకున్నాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారికి అందరూ సహాయ సహకారాలు అందించాలి అని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ . గైగుల్ల .అవిలయ్య .కాంగ్రెస్ గ్రామ శాఖ. అధ్యక్షులు. కాంచని నాగరాజు. పాలకేంద్రం డైరెక్టర్ .గైగుల్ల సంతోష్ కుమార్ యాదవ్ .కాంగ్రెస్ నాయకులు బయ్యా వీరయ్య యాదవ్. శీలం .ప్రభాకర్ .జిల్లోజు .సత్తయ్య. శీలం. ఏసు. బీనబోయిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలపై సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త ఆగష్టు 14

నల్గొండ జిల్లాలో వర్షాల కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదని, మూసి ప్రాజెక్టు గేట్లు ఎత్తిన కారణంగా జిల్లాలోని కేతేపల్లి, శాలిగౌరారం మండలాల్లోని ప్రభావిత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు. ఈ సందర్భం గా నల్గొండ జిల్లాలోని పరిస్థితులను జిల్లా కలెక్టర్ మంత్రికి తెలియజేస్తూ మూసి ప్రాజెక్ట్ 15 గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదలడం జరిగిందని దీనివల్ల భీమారం లో లెవెల్ కాజ్ వే బ్రిడ్జి పై నీరు పొంగి ప్రవహిస్తున్నందున అక్కడ ప్రజలు బ్రిడ్జిని దాటి వెళ్లే సాహసం చేయకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాక్టర్లను అడ్డంగా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు లేని కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించే విషయం పై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు రెవెన్యూ శాఖ మంత్రి స్పందిస్తూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి కనిష్ట స్థాయిలో నీటిని విడుదల చేయాలని, ఒకే సారి ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే కాలువ తెగిపోయేందుకు ఆస్కారం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నీటి నియంత్రణ చేయాలని చెప్పారు.

## శోభయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

14(ప్రభాతవార్త తిప్పర్తి

తిప్పర్తి మండల కేంద్రంలోని తిప్పలమ్మ గూడెంలో త్రిపుర సుందరి దేవి అమ్మవారి బోనాలు శోభయాత్ర గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. పాశం సంపత్ రెడ్డి తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ కలిసి త్రిపుర సుందరి దేవి తిప్పలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ కొలిస్తే పలికే తల్లి త్రిపుర సుందరి దేవి తిప్పలమ్మని అన్నారు పాడి పంటలతో తిప్పర్తి మండలం మంచి లాభాల బాటలో నడవాలని అ తల్లిని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి మాజీ సర్పంచులు జాకటి మోష. రొట్టెల రమేష్. మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య. కుక్కల రమేష్ రెడ్డి. నలపరాజు శ్రీనివాస్. గుర్రం శ్రీనివాస్ రెడ్డి.గుండు శ్రీను. గుండెబోయిన సైదులు. పిచ్చయ్య. వల్లభ రెడ్డి కృష్ణారెడ్డి. శివ యాదవ్. ఆదిమల్ల సురేష్. గుండబోయిన సైదులు. వంగూరి గిరి. వంగూరి కిరణ్. గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి



హాలియా, ప్రభాతవార్త, ఆగష్టు 14:

హాస్టల్ అనేది విద్యార్థులకు ఒక మంచి ప్లాట్ ఫామ్ అని దీనినీ ఉపయోగించుకొని జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో , వెనుకబడిన తరగతుల హాస్టల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న మెనూ అందుతున్నదా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ హాస్టల్ యొక్క పరిశుభ్రత గురించి వారి యొక్క వ్యక్తిగత శుభ్రత గురించి విద్యా అమలవుతున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల అమలులో మండల ప్రత్యేక అధికారుల పాత్ర కీలకం

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త ఆగష్టు 14



గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు ప్రత్యేక అధికారులు మండలాలలో గుర్తించిన సమస్యను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తరచు వారి మండలాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సవ్యంగా అమలు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రత్యేకించి మండలాలను సందర్శించి విద్య, వైద్యం, ఇతర పథకాల అమలు తీరుపై మండల ప్రత్యేక అధికారులు ఫోటోలతో సహా నివేదికలు సమర్పించాలని ఇదివరకిచ్చిన ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారులు సమర్పించిన నివేదికలపై ఆమె మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, కేజీబీవీలు, హాస్టళ్ల సందర్శనతో పాటు, మండలాలలో వివిధ ప్రభుత్వ సంస్థల సందర్శన ,అధికారుల పనితీరుపై నివేదికలను అందజేశారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాసామర్థ్యాలను పరిశీలించాలని, వారిని విద్య వైపు ప్రోత్సహించాలని చెప్పారు. యూరియా పై సమీక్షిస్తూ యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా బయటికి పోకుండా చూడాలని, మండలాలకు వెళ్ళినప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలన్నారు .ఆయా మండలాలలో సమస్యలను తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్థికపరమైనవి కానీ వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఒకవేళ ఆర్థికపరమైన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. అధికారులందరూ కలిసికట్టుగా పనిచేసి నల్గొండ జిల్లాను మరింత అభివృద్ధి పరిచే విధంగా కృషి చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు.

## నల్లగొండకి తలమానికం కానున్న పుట్ ఓవర్ బ్రిడ్జి

నల్గొండ టౌన్ ఆగష్టు 14, (ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ ముందు నూతనంగా నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి( లిఫ్ట్ !! ఎలివేటర్ ) నల్లగొండ పట్టణానికి తలమానికం కానుంది.రూ. 5 కోట్లతో నేషనల్ హైవే నిధుల ద్వారా ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, పాదాచారులకు ఇబ్బందులు కలకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్రమంత్రి నితీష్ గడ్కరి ని కలిసి నిధులు మంజూరు చేయించారు. నల్లగొండ పట్టణంలోని సిద్దార్థ కాలనీ, మరియమాత టెంపుల్, బిషప్ హౌస్, అబ్బాసియా కాలనీ రోడ్డు దాటే పిల్లలు, పాదాచారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నల్లగొండ పట్టణంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం ఉదయం 11:30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. కాగా, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల కేంద్ర మంత్రి గడ్కరీ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు సంవత్సరాలైనా పూర్తికాని ముషంపల్లి రోడ్డు

నల్గొండ రూరల్ ఆగష్టు 14, (ప్రభాత వార్త:

నల్లగొండ జిల్లా ముషంపల్లి రోడ్డు నిర్మాణం రెండు సంవత్సరాలు గడిచినా పూర్తికాకపోవడంపై సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు సిపిఎం ఆధ్వర్యంలో, బురద మయంగా మారి ప్రజలు నడవలేని రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు, రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ-ముషంపల్లి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టారని, ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ రెండు సంవత్సరాలు గడిచినా నల్లగొండ నుండి ముషంపల్లి రోడ్డు మరియు నల్లగొండ నుండి నర్సింగ్ బట్ల రోడ్డు పనులు పూర్తి కాలేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

## భారీ వర్షాలకు వరద నీరు

నిడమనూరు (ప్రభాతవార్త ఆగష్టు 13

గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు నిడమనూరు మండల కేంద్రంలోని నల్ల చౌట చెరువు పూర్తిగా నిండిపోయింది. అలుగు పోస్తున్నది. రెండు రోజులుగా నల్ల చౌటు చెరువు నిండి ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటం తో నిడమనూర్ బంకాపురం గ్రామాల మధ్య ఉన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బంకాపురం నిడమనూరు వాసులకు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసు యంత్రాంగము బారికేడ్లు నిర్వహించడంతో ప్రజలకు రక్షణగా నిలిచారు.

## సరదాగా గంజాయి సేవించినా జైలుకే

నల్గొండ ప్రతినిధి , ఆగష్టు 14 , (ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల నిర్మూల నలో భాగంగా గంజాయి మత్తుపదార్థాలు సేవించినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు నల్గొండ డి ఎస్పీ కె. శివరాం రెడ్డి చెప్పారు . నల్లగొండ వన్ టౌన్ పరిధిలో గంజాయి విక్రయిస్తూ సేవిస్తున్న 10 మంది యువకుల ను అదుపులోకి తీసుకున్నట్లు గురువారం విలేకరులకు తెలిపారు . డి ఎస్పీ చెప్పిన వివరాల ప్రకారం నల్గొండ పట్టణము లోని మిర్యాలగూడ రోడ్ లో జూబ్లీ హిల్స్ కాలనీ సమీపములో ఉన్న ఖాళీ స్థలములో బుధవారం గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్నారన్న విశ్వసనీయమైన సమాచారం వన్ టౌన్ ఎస్ ఐ సతీష్ కు అందటంతో తన సిబ్బంది తో దాడి చేసి గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు . వీరి వద్దనుండి రూ. 30 వేల విలువైన 1.65 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొన్నట్లు వివరించారు . నిందితులు మొహమ్మద్ ఇమ్రాన్ , పోలిశెట్టి వెంకటేష్ ,నలపరాజు శివ అలియాస్ శివరాం , చిత్రం రాకేశ్ ల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డి ఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపారు . ఈ దాడుల్లో సిబ్బంది రబ్బాని, శకీల్, శ్రీకాంత్, శంకర్, సైదులు పాల్గొన్నట్లు తెలిపారు . గంజాయి సేవిస్తున్న ఆరుగురు రిహబిలిటేషన్ కౌన్సిలింగ్ సెంటర్ కునల్గొండ పట్టణము మునుగోడు రోడ్ లో గంజాయి సేవిస్తున్నారన్న సమాచారం నల్గొండ వన్ టౌన్ ఎస్ ఐ జె. గోపాల్ రావు అందటంతో తన సిబ్బంది తో దాడి చేసి గంజాయి సేవిస్తున్న ఆరుగురు ని అదుపులోకి తీసుకునట్లు డి ఎస్పీ చెప్పారు. ఈ దాడుల్లో గంజాయి సేవిస్తున్న మొగలిపాలెపు నూతన్ కుమార్ ,మొహమ్మద్ ఆసాద్, డింగన్ ఆకాష్ , బేద్ లక్కీ సుందర్ అలియాస్ లక్కీ , షేక్ జానీపాషా, మహమ్మద్ అజ్మల్ ల పై కేసు నమోదు చేసి కౌన్సిలింగ్ కు రిహబిటేషన్ సెంటర్ కు తరలించినట్లు తెలిపారు . ఈ దాడుల్లో ఏ ఎస్ ఐ వెంకటయ్య, ఏ ఎస్ ఐ. వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రమాదేవి, మహేశ్వరి, శ్రీనివాస్ లు పాల్గొన్నట్లు చెప్పారు .ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, విక్రయించినా వినియోగించినా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు . మత్తు పదార్థాల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 , 8712670141 ద్వారా లేదా నేరుగా పోలీసు లకు సమాచారము ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డిఎస్పీ తెలిపారు . మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు పోలీసు లకు సహకరించి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు . డిఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో గంజాయి నిందితులను పట్టుకున్న ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్ రెడ్డి , యస్.ఐ .లు జె. గోపాల్ రావు, కె. సతీష్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించినట్లు డిఎస్పీ తెలిపారు .



## ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన అవగాహన కొరకు గురుకుల ఎన్.సి.సి క్యాడెట్ల ర్యాలీ

నాగార్జునసాగర్ (ప్రభాతవార్త

ఆగస్టు 14 ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు గురువారం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఎన్.సి.సి క్యాడెట్లు 31టి నల్గొండ బెటాలియన్ అధికారుల ఆదేశానుసారం హిల్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానమంత్రి ఆరోగ్య యోజన ప్రాముఖ్యత స్లోగన్స్ ను పలుకుతూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎన్సిసి క్రెడిట్లకు అధికారులు దాని ప్రాముఖ్యతను వివరించారు.ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పి ఎం జె వై అనేది కేంద్ర ప్రాయోజిత పథకం. దీనికి పూర్తిగా ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ యొక్క ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధులు పంచబడతాయి.






# సమస్యల వలయంలో గ్రామాలు

**రామన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్న గ్రామాల్లో ఇంచార్జి అధికారుల పాలనలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో సమస్యలు పేరకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మండలంలోని దుబ్బాక గ్రామంలో గురువారం స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేకు ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని అన్నారు. దుబ్బాక గ్రామంలో రోడ్లు పెద్ద పెద్ద గుంతలు పడడంతో వర్షం నీరు చేరడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. సుందరయ్య కాలనీ లో డ్రైనేజీ లేకపోవడం వల్లన ఇండ్ల మధ్యనే డ్రైనేజీ నీళ్లు ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్ల ట్యాంక్ మెట్లు సరిగ్గా లేకపోవడంతో ట్యాంక్ ను గత మూడు సంవత్సరాలుగా శుభ్రం చేయకుండా అదే వాటర్ ను సప్లై చేస్తున్నారని



ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాలు గ్రామాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. గ్రామంలో సర్వే అనంతరం గ్రామ సమస్యలను పరష్కరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానగొండ రాము మెట్టు శ్రవణ్, నాయకులు గుండాల నరేష్, లెనిన్ గుండాల ప్రసాద్, గుండాల అనిల్, కంబాలపల్లి మచ్చ గిరి, గట్టు మహేష్, గట్టు సుందర్, గట్టు జ్యోతిబసు, గుండాల నరేష్, పుట్టలఉదయ్, పైళ్ల చింటూ, టంటం శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

**..భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి.**

**వలిగొండ ఆగస్టు 14 ప్రభాతవార్త :**

ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ముఖ్యంగా భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి పై మండలంలోని టేకుల సోమవారం, అక్కంపల్లి, మాందాపురం, వలిగొండ పట్టణ కేంద్రంలో మూసి బ్రిడ్జి వద్దకు పడిన గుంతలను క్షేత్రస్థాయి పరిశీలనను ఆర్ అండ్ బి అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణ చర్యల్లో భాగంగా రోడ్డుపై ఏర్పడిన



గుంతలను వెంటనే మరమ్మతులు చేసి ప్రమాదాలకు చోటు లేకుండా చూడాలని రోడ్డుపై పడిన గుంతల వల్ల వాహనదారులు అనేకు ఇబ్బందులు పడుతూ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెంటపెట్టేలే మరమ్మతులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లల్లో వానరసేన వీధుల్లో కుక్కల స్వైర విహారం

**బయటకు రావాలంటేనే జంకుతున్న ప్రజలు**

**పట్టించుకోని పంచాయతీ అధికారులు**

**బీబీనగర్, ఆగస్టు 14 ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా వీధి కుక్కల బెడద ఎక్కువయింది. ఎక్కడ చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా దాడులకు తెగబడుతున్నాయి. గుంపులు గుంపులుగా ఒకచోట చేరి వాహనదారులను వెంబడిస్తూ భయపెడుతున్నాయి. గొర్రెల మందల పై దాడి చేసి చంపేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీధి కుక్కల దాడులు రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా వానర సేన స్వైర విహారం చేస్తూ మహిళల పైన దాడులకు దిగుతున్న సంఘటనలు ప్రతిరోజు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రతి గ్రామంలో వానరసైన్యం ఇళ్లల్లోకి చొరబడి బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. మండల వ్యాప్తంగా వీధి కుక్కలు ఎక్కువయ్యాయి. రోడ్లపైకి గుంపులు గుంపులుగా తిరుగుతూ వచ్చి పోయే ద్విచక్ర వాహనదారుల వెంబడి పడుతున్నాయి. దీంతో వాహనదారులు భయాందోళనకు గురై అదుపుతప్పి ప్రమాదాల బారినపడుతున్నారు. మరోవైపు వీధి కుక్కలు గొర్రెలు మేకల మందలపై దాడులు చేసి జీవాలను చంపేస్తున్నాయి. ఇటీవల రాఘవాపురం కు చెందిన పలువులు గొర్రెల మేకల పెంపకం దారుల మందల పై వీరికి కుక్కలు దాడి చేసిన సంఘటనలో గొర్రెలు మేకలు మృతి చెందాయి. రోడ్లపై నడుచుకుంటూ వెళ్లే వారిపై చిన్నపిల్లలపై దాడి చేస్తున్నాయి. వానర సేన, వీధి కుక్కల దాడులపై అధికారులకు పలుమార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**మోత్కూర్ ఆగస్టు 14 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ కోరీలతో నిధులు రాక పల్లెల్లో పారిశుధ్యం పడకేసిందని బీసీ బిల్లుకు అడ్డంకులు తొలగించి వెంటనే స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కురు లో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ లేక పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారుల పాలన సాగుతుందని మూడు గ్రామాలకు ఒక అధికారి నియమించడంతో పర్యవేక్షణ ఇబ్బందిగా మారిందని ఆయన అన్నారు బీసీ బిల్లును వెంటనే ఆమోదించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దడిపెల్లి ప్రభాకర్ కొంపెల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు



# సింగిల్ విండో పదవీకాలం పొడిగింపుకు హర్షం

**మోత్కూర్ ఆగస్టు 14 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ విండో పాలకవర్గం పదవీకాలం ఆరు నెలలు పొడిగింపు చేసినందుకు మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ సింగిల్ విండోల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రైతులకు చిరు వ్యాపారులకు రైతు సేవా సహకార సంఘాల ద్వారా మరింత సహాయ సహకారాలు అందించడానికి పాలకవర్గాలకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులకు మరింతగా అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

**రామన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాలను గురువారం స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ సర్కార్ బోనంతోవేపాకులు, పసుపు కుంకుమలతో అలంకరించి డప్పుల తో పట్టణ ప్రధాన కూడళ్లలో ఊరేగింపు నిర్వహిస్తూ ముత్యాలమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలను ఆర్థికంగా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉంచాలని ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, ఆకవరపు మధుబాబు, బెక్కం నిఖిల్ స్వామి, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, సాల్వేరు రోజా లింగం, ఎండి రెహాన్, వనం చంద్రశేఖర్, లెంకల జ్యోతి ప్రవీణ్, మిర్యాల ప్రమీల మల్లేష్ ,గొలుసుల ప్రసాద్, లగోని యాదయ్య, ఎండి నాజర్,ఏటెలి సునీత శ్రీనివాస్ ,కొమ్ము సుస్మితా శేఖర్, బడుగు రఘు, గాదె నరేందర్, స్థానిక నేతలు గోదాసు సుగ్రీవులు, బందెల రాములు , గర్క సత్యనారాయణ, వీరమల్ల వెంకటయ్య, కందుల హనుమంతు,వనం బిక్షపతి, లవణం ఉపేందర్, గోదాసు శివ నారాయణ, శివరాత్రి రమేష్ ,దండుగుల సమ్మయ్య, బాలగోని మల్లయ్య బొడ్డు సాలయ్య, గంగాపురం వెంకటయ్య, మేడి శంకర్, పాండురంగ చారి, ఊట్కూరు శ్రీను, గోదాసు శీను, సైదాచారి ,పల్లపు సమ్మయ్య, లవణం సాయి, గుర్కు శివ, కొమ్ము అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలి

**భువనగిరి రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త**

:మహిళలు అత్యవసర సమయంలో 100కు డయల్ చేసి పోలీసుల సహాయం తీసుకోవాలని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం మహిళా ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. . అపరిచిత వ్యక్తుల నుంచి తినుబండారాలు స్వీకరించరాదని తెలిపారు. విద్యార్థినుల పట్ల ఆకతాయిలు చెడుగా ప్రవర్తిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ అండాలు, ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి, కానిస్టేబుల్ హరీష్, ఉమెన్ కానిస్టేబుల్స్ తిరుపతమ్మ,, రజితలు పాల్గొన్నారు.



# మోత్కూరులో హార్ గర్ తిరంగా ర్యాలీ

**మోత్కూర్ ఆగస్టు 15 ప్రభాతవార్త**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మోత్కూర్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించారు. యాత్ర పట్టణ కన్వీనర్ కొంత నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఆజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరవేయడం ప్రతి ఒక్కరికి గర్వకారణం అని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు ప్రతీక దేశభక్తి భావంతో ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య పట్టణ ప్రధాన కార్యదర్శిలు జిలకర దశరథ అన్నెపు సత్యనారాయణ పట్టణ ఉపాధ్యక్షులు మరాటి విజయలక్ష్మి ్ర ఎడ్ల రాము కార్యదర్శులు తీగలశ్రీధర్ గౌడ్ ముత్తినేని తిరుమలేష్ కోశాధికారి మధు సోమేశ్వరి కిసాన్ మోర్చా నాయకులు నల్ల మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న కొనతం సాంబ పోలకం శివ అన్నెపు యాదగిరి గంజి రాములు లేగ భాస్కర్ వారాల సందీప్ మహిళా మోర్చా నాయకులు కోనతం శశికళ ఆంబోజి నేహ దితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ ఆగస్టు 14 ప్రభాతవార్త

అంగన్వాడీ టీచర్స్. హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి ఈ నెల 18న నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమతకు గురువారం సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి. అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతిలు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ ఎడ్యుకేషన్, పిఎం శ్రీ విద్య అంగన్వాడీల్లో నిర్వహించాలని, విద్యాబోధన బాధ్యత టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలన్నారు. వ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో ప్రవేశం కల్పించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అనుమతి ఇవ్వవద్దన్నారు.



టీచర్స్, హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆయా సమస్యల సాధనకు దశలవారి పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు చేసే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, ఎం ప్రమీల, టి.అరుణ, ఉమా, గాయం ప్రమీల, రాధాబాయి, స్వరాజ్యం, విజయ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడ. ఆగస్టు 14 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్యులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్గొండ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. గురువారం బంగారు గడ్డ పీ హెచ్ సీ ని ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ శ్రీనివాస్ రోగులకు సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసు కున్నారు. అనంతరంల్యాబ్‌ను పరిశీలించగా మలేరియా, డెంగీ జ్వర కేసుల్లో నెగటివ్‌గా తేలడం పట్ల ఆయన మాట్లాడారు. సాధారజ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగహన కల్పించాలని కోరారు. అదేవిదంగా అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పాయిజన్ కేసులకు ఉపయోగించే యాంటీ స్నేక్ వెనం, అభయారబ్ వ్యాక్సిన్ నిల్వలను కూడా పరిశీలించారు. యూపిహెచ్సీ



పరిధిలో జరుగుతున్న ఫోకల్ ఫీవర్ సర్వేను సమీక్షి ంచిన శ్రీనివాస్‌జ్వరాల ఉనికిపై అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లోడీ టీ బీ సీ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, డిప్యుటీ డీ ఎం హెచ్ ఓ డాక్టర్ కేసా రవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ. ఆగస్టు 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు బుధవారం జరగ్గా గురువారం ఫలితాలు వెల్లడించారు. పట్టణంలోని అసోసియేషన్ భవనంలో నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 309 మంది సభ్యులకు గాను 300 మంది సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా కొంపల్లి గోవర్ధన్ మూడో సారి ఎన్నికవగా, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా చిదురాల శ్రీనివాస్, కోశాధికారిగా నల్లమెట్ల నరేష్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రషీద్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల్లో రెండు ప్యానళ్లు పోటీ పడగా కొంపల్లి గోవర్ధన్ ప్యానెల్ సభ్యులు గెలుపొందారు. నూతన కార్యవర్గ సభ్యులను మండల పరిధిలోని మెడికల్ షాప్ ల నిర్వాహకులు అభినందించారు.

## తెలంగాణ బోనాల పండుగకి 600 ఏళ్ల చరిత్ర

తిరుమలగిరి ఆగస్టు 14 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో ఊర ముత్యాలమ్మ తల్లికి కులకు అతీతంగా బోనాలు సమర్పించారు తెలంగాణ బోనాల పండుగ 600 ఏళ్ల చరిత్ర కలిగిన ఒక ప్రముఖ సాంస్కృతిక ఉత్సవం. ఈ పండుగలో మహిళలు అమ్మవారికి బోనం (ఆహారం) సమర్పిస్తారు. ఆషాడ మాసంలో జరిగే ఈ వేడుకలు గంటలు ఊరేగింపులు, నృత్యాలు, భవిష్యవాణి రంగం వంటి అంశాలను కలిగి ఉంటాయి అయితే బోనాల పండుగ 600 సంవత్సరాల పైగా చరిత్రను కలిగి ఉంది. పల్లవుల పాలన కాలం నుండి ఈ పండుగకు మూలాలు ఉన్నాయని చరిత్రకారులు చెబుతున్నారు తరువాత, కాకతీయ రాజులు, శ్రీకృష్ణదేవరాయలు, కుతుబ్ షాహీలు కూడా ఈ పండుగను వైభవంగా జరుపుకున్నారు ఈ కుతుబ్షాహీలు ఈ పండుగను నెల రోజులపాటు జరుపుకునేవారు, అయితే హైదరాబాద్ బోనాల పండుగ 1869 తర్వాత నుండి ప్రస్తుత రూపంలో విస్తృతంగా జరుపుకోవడం ప్రారంభమైంది

## వాన జోరు వరద హోరు

### అలుగు పోస్తున్న చెరువులు.

### పొంగి పొర్లుతున్న వాగులు

!వంతెనలు, రహదారులపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు!!రాకపోకలకు అంతరాయం.. నీట మునిగిన పొలాలుమోతె ఆగస్టు 14 ప్రభాత వార్త..రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మోతె మండలంలో చెర్వులు, కుంటలు నిండి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి.మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వ్యవసాయ పంటలు నీట మునిగాయి.బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాల్లో వీదులన్ని జలమయమై ఇండ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు రాత్రి వేళలో నిద్ర లేక తెల్లవార్లు వర్ష నీటిలోనే గడపాల్సి వచ్చింది.కొత్తగూడెం,బుర్కచర్ల గ్రామాల్లో పాక్షి కంగా పూరిండ్లు కూలినాయి. సిరికొండ కాచిగూడెం గ్రామాల మద్య ఉన్న పంట పొలాల్లో భారీగా వర్షపు నీరు చేరడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.రాత్రి సుమారుగా 11 గంటల సమయంలో స్థానిక మోతె తహశీల్దార్ వెంకన్న, రెవిన్యూ సిబ్బందితో వెళ్లి జేసిబితో రోడ్డు మద్యలో గుంత తీయించడంతో ఆగిన వర్షపు నీరు వాగు ద్వారా దిగువకు వెళ్లడంతోరెండు గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కూడలి ఏరు నుంచి దిగువకు పాలేరు రిజర్వాయర్లోకి చేరిన భారీ వరద నీటితో నర్సింహాపురం, ఉర్లుగొండ, నేరడవాయి, తుమ్మగూడెం, అన్నారిగూడెం. గ్రామాల రైతుల పంటల పొలాలు, విద్యుత్ మోటర్లు నీట మునగడంతోరైతులు ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా 250 ఎకరాలకు పైగా పంటలు నీట మునిగాయి. రావిపహాడ్ పెద్ద చెర్వులోకి ఎగువ నుంచి పెద్ద ఎత్తు వరద నీరు చేరడంతో చెర్వు నిండి ఉదృతంగా వరద నీరు దిగువకు వాగుల, కాల్వల ద్వారా వెళ్లడంతో వరి పంటలు నీట మునిగి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విబలాపురం వద్ద గండ్ల చెరువు వాగు ఉధృతంగా ప్రవహించడంతో సుమారుగా 10 గ్రామాలకు పైగా రాకపోకలు స్తంభించాయి. దీని చుట్టూ ఉన్న పొలాలు నీట మునగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## మిర్యాలగూడ



వార్త

## గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న గ్రామస్తులు

మాడుగులపల్లి, ఆగస్టు 14ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశాడ మాసం లో పూర్వం కాకతీయుల కాలం నుంచి ఆచరంగా వస్తున్న బోనాల పండుగను, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడి నుంచి రాష్ట్ర పండుగ గా జరుపుకుంటున్నట్లు,మండల వ్యాప్తంగా కల్వల పాలెం, తోపు చర్ల, చర్ల గూడెం, పాములపాడు, భీమన పల్లి ఇందుగుల గ్రామంలో గురు వారం నాడు గ్రామస్థులు, మహిళలు నిష్టతో కొత్త కుండలలో నైవేద్యంగా వండి అమ్మవార్లకు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.ఈబోనాల వేడుకలలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కళ్ళు శ్రీనివాస్ రెడ్డి, తందార్ పల్లి నాగరాజు, మండల డీలర్ల అస్సోసియేష న్ అధ్యక్షులు శ్రీనివాస్ మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీజేపీ కి ఏజెంట్ గా కేంద్ర ఎన్నికల సంఘం సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్

మాడుగులపల్లి, ఆగస్టు 14ప్రభాత వార్త



అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం ఏజెంట్‌గా, పనిచేస్తుందని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీన్నవాస్ విమర్శించారు. ఈ సందర్భంగా నార్కెట్ పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారిపై మండల కేంద్రం లో సీపీఎం మండల నాయకులతో కలసి మోడీ దిష్టి బొమ్మను దహనం చేసిన అనంతరం అయన మాట్లాడుతూ, కేంద్రం లో బీజేపీ ని, తిరిగి మరల అధికారం లోకి తెచ్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పరోక్షంగా సహకరిస్తున్నట్టు ఉందని, అందుకు ఓటర్ల జాబితా లో జరుగుతున్న పరిణామాలను చూడవచ్చుని కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే బీజేపీ ప్రభుత్వం దిగిపోయే రోజులు దగ్గర పడ్డాయాని మాట్లాడారు. కార్యక్రమం సీపీఐ ఎం నాయకులు శ్రీకర్, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, వెంకటయ్య, యల్లాయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మిర్యాలగూడ.ఆగస్టు 14 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మిర్యాలగూడ షీ టీం ఏ ఎస్ ఐ నందిపాటి ప్రభాకర్ మిర్యాలగూడ లోని బిసి గురుకుల పాఠశాలలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు యువతులు మహిళల సాంఘిక భద్రత కోసం షీ టీం పని చేస్తుంది అన్నారు. ఆకతాయిల నుంచి వ్యక్తిగతంగా సామాజిక మధ్యమాల ద్వారా వేధింపులకు గురైతే తక్షణమే షీ టీం పోలీసులను ఆశ్రయించాలన్నారు. రక్షణ కోసం డయల్ 100 కి ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమం లో ప్రిన్స్ పాల్ పి.నవీన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి. నాగేంద్రమ్మ, హుస్సే నాయక్, హెచ్.జి రవీందర్, పాల్గొన్నారు.



## వర్షాలతో అందరూ అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్‌రెడ్డి

**హుజూర్‌నగర్ టౌన్, ఆగస్టు 14,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాబోవు 48 గంటలు హుజూర్‌నగర్ పట్టణ వాసులుఅప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ లోని 1,2,8,9,11 వార్డులలో కురిసిన వర్షాల వల్ల ఇళ్లలోకి, రోడ్ల మీదకు వచ్చిన వరద ప్రవాహం ప్రాంతాలను పరిశీలించారు.మున్సిపల్ సిబ్బంది తో, ప్రొక్లైన్ సహాయంతో నాలాలను శుభ్రం చేసి నీరు వెళ్లేలా చేయడం తో మీరు నిలిచిన చోట గండి కొట్టి దిగు వకు నీటిని వదిలేలా చర్యలు తీసుకు



న్నారు. అలాగే పట్టణంలో పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు డ్రైనేజీలను పరిశీలించి సంబంధిత అధికారులతో నష్టపరిహారం వివరాలను నమోదు చేయించారు.కూలిపోవడానికి సిద్ధం గా ఉన్న నెర్రలు బారిన ఇండ్లలో నివసించరాదని, కరెంటుతీగల పట్ల జాగ్రత్త వహించాలని ముఖ్యంగా కాలువల, డ్రైనేజీల వెంట ఇండ్లలో



ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పట్టణంలో ప్రజలకు వర్షాలవల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సెల్ నెంబర్ 9032736373 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయన వెంట శానిటేషన్ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు ఉన్నారు.

## యూరియా కొరతతో రైతుల ఇక్కట్లు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల ,ఆగస్టు 14, ప్రభాతవార్త:**




ప్రస్తుత వానాకాలం పంట సాగుకు యూరియా కొరతతో రైతులు ఇక్కట్ల గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు గురువారం నేరేడుచర్లలో రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ ఖరీఫ్ సీజన్ లో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా దానికి అనుగుణంగా సరఫరా చేయలేక పోయింద న్నారు.యూరియను తక్కువగా సరఫరా చేయడంతో రైతులు గంటల తరబడి క్యూలైన్లో నిలబడి వ్యవసాయ పనులు సక్రమంగా చేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణమే రైతులకు కావాల్సినంత యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలోరానున్న ఎన్నికల్లో ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో రైతు నాయకులు ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, భరత్, సైదులు, వెంకటేశ్వర్లు, గురుస్వామి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచాలి.... కాలుష్యాన్ని నివారించాలి

**గరిడేపల్లి, ఆగస్ట్ 14, ప్రభాతవార్త :**



ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారించాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో గురువారం హరితహారం పథకంలో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో మొక్కలు పెంచాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ కాలుష్యం నివారణ కోసం, భావితరాలకు మంచి భవిష్యత్తును అందించేందుకు మొక్కలను పెంచాలన్నారు. కేవలం ఇండ్లలోనే కాకుండా పంట పొలాలలో కూడా అందరు మొక్కలు నాటాలని కోరారు. ప్రభుత్వం నర్సరీల ద్వారా పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఇతర మొక్కలను పెంచి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ బండా నర్సి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, మేకపోతుల సరిత గౌడ్, సతీష్, రావుల వెంకన్న, సుధీర్ రెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లుగులు పారుతున్న చెరువులు : ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు


గ్రామాలన్నీ జలమయం

**మేళ్లచెరువు ఆగష్ట్ 14 ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని గ్రామాలలో గత మూడు రోజుల నుంచి కుండపోతగా భారీ వర్షాల వల్ల గ్రామాలన్నీ ఎటు చూసినా ఎక్కడ చూసినా



జలమయంగా మారిపోయాయి. మండల కేంద్రమైన మేళ్లచెరువులో గల పెద్ద చెరువు, చిన్న చెరువు, వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులన్నీ పొంగి పొర్లుతూ అలుగులు పా రుతు రాకపోకలకు పూర్తి స్థాయిలో అంతరాయం ఏర్పడింది. కందిబండ సమీపాన మేళ్లచెరువు.. కోదాడ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న పెద్ద బ్రిడ్జిల వ ద్ద నీటి ప్రవాహం ఉధృతమైంది. రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. నల్లబండ గూడెం గ్రామపరిధిలోగల బ్రిడ్జి నీటి ప్రవాహంతో కూలిపోయింది.రామాపురం, రేవూరు, హేమ్లతండా గ్రామాలపరిధిలో గల వాగులు, వంకలు



ఉధృతంగా రహదారులన్నీ జలమయ్యాయి. ఎర్రగట్టుతండా వద్ద నీటి ప్రవాహంతో రోడ్డు అంతా కోతకుగురై రాకపోకలు స్థంభించాయి. అన్ని గ్రామాల పరిధిలోగల ఇటీవల వేసిన వరిపైర్లు జలమయం అయ్యాయి. నీట మునిగాయి. భారీ వర్షాల వల్ల పాతగోడలు, వెనుకటి రోజుల గోడలు కూలిపోయాయి. వరద



ప్రభావిత ప్రాంతాలను, గ్రామాలను, చెరువులను, ప్రవహిస్తున్న వాగుల ను మండల అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశీలిస్తున్నారు. ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దని, పశువులు, మేకలు, గొర్రెలు మేతకు



పొ లాలకు, వ్యవసాయ భూముల వద్దకు వెళ్లకూడదని, పురాతనమైన పాత ఇండ్లలో నివాసం ఉండవద్దని, ప్రయాణాలను రద్దు చేసుకోవాలని, పిల్లలను, చిన్నారులను ఇంటి నుంచి బయటకు పంపవద్దని, ఇంకా రెండు, మూడురోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని అధికారులంతా ప్రజలకు వివరిస్తున్నా రు. అత్యవసర సమయంలో మండలస్థాయి అధికారులకు గానీ, గ్రామ కార్యదర్శులకుగానీ వెంటనే సమాచారం ఇచ్చినట్లయితే అన్ని విధాలుగా ప్రభుత్వ యంత్రాంగం రాత్రింబవళ్లు సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ,తహసి ల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి,ఎస్ఐ పరమేష్, ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్ తోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, అన్నిశాఖల సిబ్బంది పాల్గొన్నారు.




## ముత్యాలమ్మ జాతర సల్లకుండ కార్యక్రమం ప్రారంభం

**హుజూర్‌నగర్ టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**



హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి ఏడాది ఎంతో ఘనంగా నిర్వహించే ముత్యాలమ్మ జాతరలో భాగంగా ముందస్తుగా నిర్వహించే సల్ల గూడు ఎత్తే కార్యక్రమం గురువారం పట్టణం లోని రామాలయం వీధి బొడ్రాయి సమీపంలో జాతర కమిటీ నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనెల 17 న ఆదివారం పెద్ద ము త్యాలమ్మ, 18 న సోమవారం చిన్న ముత్యాలమ్మ తో పాటు 21 న గురువారం కనక దుర్గమ్మ జాతర, ఉత్సవాలు జరుగు తాయని తెలిపారు.గురు, శుక్ర, శని వారాలు 3రోజుల పాటు హుజూర్ న గర్ పట్టణము లోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ దేవత అమ్మవార్లకు బోనాలు, కానుకలు స్వీకరించడం జరుగుతుంద ని తెలిపారు.పట్టణ ప్రజలందరూ ముత్యాలమ్మ జాతర ఉత్సవాల పూజా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ నాయకులు గుండా రమేష్, దొడ్డ నరసింహారావు, వేముల నరసయ్య, తండు ప్రసాద్, బెల్లంకొండ అమర్, చింతకాయల శేఖర్, రామిశెట్టి రాము,సిరికొండ శ్రీనివాస్,పేరం నరసింహ,కంచర్ల అరవిందరెడ్డి,పశ్య శ్రీనివాస్‌రెడ్డి తదితరనాయకులు పాల్గొన్నారు.

## చిమట గురవయ్య కుటుంబానికి బియ్యం అందజేత

**హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 14 ,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన చిమట గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం చిమట గురవయ్య దశదిన కర్మ సందర్భంగా గ్రామానికి చెందిన యరగాని చిన్ని నాగరాజు ఆయన కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ సలీమా రంజాన్ 100 కేజీల బియ్యాన్ని గురవయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురవయ్య మృతి చాలా బాధాకరమని ,సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో షేక్ అలీ,యరగాని గురవయ్య, మేకపోతుల వెంకయ్య, శీలం ఆదెమ్మ, బత్తిని వీరబాబు,శీలం సైదులు,మీగడ కోటయ్య, బాలేబోయిన అంజయ్య, చిమట నాగరాజు, చిమట సైదులు, యరగాని ఉదయ్,కుక్కడపు శివ, చిమట లింగరాజు, గూడెపు కాశయ్య, కాసాని గోపాల్, చీమట సైదులు ,మీగడ రోషయ్య, చీమట వీరాస్వామి, కీర్తి వీరబాబు ,సతీష్ ,చీమట వినోద్ ,కుక్కడుపు శివ ,గండు అంజయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సాయి సన్నిధిన పారాయణములు, అర్చనలు

**మేళ్లచెరువు ఆగష్ట్ 14 ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పారాయణములు, అర్చ నలు, అభిషేకములు, మంగళ హారతులు, పల్లకీసేవలు, శ్రావణ పూజలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధన లు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్



*మోటకొండూర్ ఆగస్టు 14 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని నూతన వధూవరులు ధనలక్ష్మి, ఉమా శంకర్ల ను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో భూమండ్ల శీను, బాల్ద రామకృష్ణ, భూమండ్ల నరేందర్, బాల్ద సిద్ధులు, అశోక్, మధు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## యువజన విభాగం ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

*మోటకొండూర్ ఆగస్టు 14 ప్రభాతవా*

మ్తండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అశోక్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణం రాజు,మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ,మండల సెక్రెటరీ జనరల్ ఎర్ర మల్లేష్, యండి బురాన్,జివిలికపల్లి వెంకటేష్, పన్నాల నవీన్ రెడ్డి, దడిగె మధు,గంధమల్ల మధు, అనివేష్ రెడ్డి, సాయికుమార్ గౌడ్, అంబాల హరీష్,బొట్ల ప్రశాం త్,వడ్డెబోయిన శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతన్నకు అండగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు.




*...ఆలేరు ఆగస్టు 14 ప్రభాతవార్త*

రైతన్నలకు అండగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం అన్నారు. గురువారం పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో లబ్ధిదారులకు దీర్ఘకాలిక , డైరీ లోన్ రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు క్రాప్, ఎల్ టీ, షీప్, లోన్లు రుణాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ లు అరె మల్లేశం, కుళ్ళ సిద్దులు, కో ఆప్షన్ మెంబర్ ఉపేష్,సి ఈ ఓ వెంకట్ రెడ్డి, సంజయ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన చామల బ్రదర్స్

*మోటకొండూర్ ఆగస్టు 14 ప్రభాత వా*



భ్తువనగిరి ఏ కే ప్యాలెస్ లో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో చామల ఫౌండేషన్ చైర్మన్, చామల బ్రదర్స్, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి లు పాల్గొని నవ వధూవరులు గోగికార్ సందీప్, తేజశ్రీ లను ఆశీర్వ దించారు ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి, కర్రె ప్రవీణ్ జై, షీలా మహేష్, బచ్చ ప్రదీపు, కర్రె మల్లేశ్, బొజ్జా అవినాష్ , భాను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలి;

*ఆగస్టు 14 ప్రభాతవా*




స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని బిజెపి జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా లో భాగంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు లోని రైల్వే గేట్ నుండి బస్టాండ్ వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రమే జాతీయ జెండాను ఆవిష్కరించేవారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ గర్ తిరంగాతో ప్రతి ఒక్కరూ జెండాను ఆవిష్కరిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి విగ్రహాలను శుద్ధి చేయాలని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణం లో జరుపుకోవాలని కోరారు. విభిన్న మతాలు విభిన్న కులాలు ఉన్న దేశంలో భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం భారతదేశమే అని అన్నారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కోకన్వీనర్ కామెటికారి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దశరథ జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్డెమన్ నరేందర్, భోగ శ్రీనివాస్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు ఏలగల వెంకటేష్ శేషత్వ అమరేందర్, నాయకులు సుభాష్ బైర్ మహేందర్ వడ్డేపల్లి కిషన్ పంపరిలక్ష్మీ నారాయణ కళ్లెపు యాదగిరి,ఐలి సందీప్ ద్వారపు రమణ పూల హనుమంత్ గాజుల సారయ్య కృష్ణమూర్తి సుక్కరాజు గడ్డం సందీప్ కోళ్ల సందీప్ గిరిపోయిన పరుశురాములు శ్రావణ్ కుమార్ రవితేజ భరత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు మరింత ఉధృతం



*రాజాపేట ఆగస్టు 14 ప్రభాతవా*

ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై మరింత ఉధృతంగా నిరసనలు తెలుపనున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ హెచ్చరించారు. గురువారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అన్ని వర్గాల వారు అనేక అవస్థలు పడుతున్నప్పటికీ పాలకులు స్వార్థ ప్రయోజనాల కోసం, ఎన్నికల్లో ఓడిపోతారని భయంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడం లేదని ఆరోపించారు. ఈనెల 16వ, తేదీన మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాజాపేట మండలంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, కోపరేట్ బ్యాంక్ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రైతు జలసాధన సమితి అధ్యక్షుడు ఎర్ర గోగుల జశ్వంత్, సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్, భూపతి బాలరాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఉపేందర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*ఆలేరు ఆగస్టు 14 ప్రభాతవా*

ఆ్తలేరు నగర పురపాలక సంఘం మొదటి వార్డు కు చెందిన మాజీ కౌన్సిలర్ చింతల పణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో గురువారం ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే గింగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొట్ల పరమేశ్, మొరిగాడి వెంకటేష్, పంతం కృష్ణ, కొలుపుల హరినాథ్,పాశికంటి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి సరాబు సంతోష్. మధు, శ్రవణ్, ఫయాజ్, బాలరాజు, జమాల్ తదితరులు పాల్గొన్నారు




## 77 ఏళ్లుగా బేగంపేటలో ఎగురుతూనే ఉన్న జాతీయ జెండా

*రాజాపేట, ఆగస్టు 14 ప్రభాతవా*

చారిత్రాత్మక గ్రామమైన రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో జాతీయ జెండా 77 సంవత్సరాల నుండి ఎగురుతూనే ఉంది. స్వాతంత్రోద్యమ ఉద్యమకారుని కుటుంబంలో జన్మించిన భోగ హరినాథ్ బేగంపేట లోని జాతీయ జెండా చరిత్ర తెలిపారు.1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం రాగా తెలంగాణలో నిజాం రాజు భారతదేశంలో తన రాజ్యం కలుపబోనని తెలంగాణను స్వతంత్ర రాజ్యాంగ ప్రకటించుకున్నాడు, తెలంగాణ ను భారతదేశంలో కలపాలని ఆనాటి తెలంగాణ ప్రజలు నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి ఎందరో జైలుకు వెళ్లి పెద్ద ఉద్యమం చేపడితే, అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఢిల్లీ నుండి సైనికులను తెలంగాణకు పంపి నిజాం ప్రభుత్వం పై యాక్షన్ తీసుకున్న తర్వాతనే, తప్పదన్నట్టుగా నిజాం రాజు లొంగిపోయి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారత దేశంలో విలీనం చేశాడు.విలీనం అనాటి బేగంపేట లోని తెలంగాణ వ్యతిరేక పోరాటం చేసి జైలుకు వెళ్లిన జిట్ట రామచంద్రారెడ్డి, బద్దం మల్లారెడ్డి, మల్లయ్య ఇంకొందరు తెలంగాణ విమోచన నెలలోనే 1948 అక్టోబర్లో వచ్చిన దసరా పండుగ రోజున, భోగ హరినాథ్ తండ్రి భోగ హనుమంతు తన మగ్గంపై మూడు రంగుల వస్త్రాన్ని తయారుచేసి, మేర బొంతయ్యతో కుట్టించి జాతీయ జెండాలో పెన్సిల్తో ధర్మచక్రం గీసి, జాతీయ జెండాను నడి కూడలికి తీసుకురాగా, ఆనాటి స్వాతంత్ర సమరయోధులు గ్రామస్తులంతా కొమ్ము, డప్పుచప్పుళ్లతో గ్రామస్తులంతా జాతీయ తివర్ణ ఎగురవేసి పతాక వందనం చేసారు. కొద్ది దూరంలో ఉన్న గండి మైసమ్మకు వచ్చి దసరా పూజలు చేసి, గ్రామస్తులంతా ఊరు బయటకు వెళ్లి పాలపిట్టను దర్శించి జమ్మి ఆకుతో రావడం, ఆగస్టు 15న, జనవరి 26న, స్కూలు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, నడి చౌరస్తాకు వచ్చి జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించిన తరువాతనే గ్రామపంచాయతీలో జాతీయ పతాకము, స్కూళ్లలో జాతీయ పతాకం ఎగురవేయడం 77 సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతుంది. దేశభక్తి, శౌర్యం, తెగింపు, నిజాయితీ గల గ్రామంగా ఈ విధంగా ఆనాటి నుంచి ఈనాటి వరకు బేగంపేటలో ఇదే ఆనవాయితీ కొనసాగిస్తూ వస్తుంది. నడి కూడలిలో రోజు 24 గంటలు ఇప్పటికీ జాతీయ జెండా బేగంపేట లో రెపరెపలాడుతూనే ఉంటుంది.

## విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృతి

*రాజాపేట ఆగస్టు 14 ప్రభాతవా*

రాజపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన రైతు దాసరి స్వామికి సంబంధించిన వాడిగేదే గురువారం ఉదయం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. బావి దగ్గర మేత మేస్తున్న సమయంలో సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్తు వైరు వల్ల షాక్ కు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు సుమారు లక్ష రూపాయల విలువైన పాడిగే మృతి తో రైతు కుటుంబానికి జీవనాధారం ఇబ్బందిగా మారనుందని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

*తుర్కపల్లి, ఆగస్టు 14 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మేనకోడలు నెవూరి శివాని రెడ్డి వివాహానికి పలువురు నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,రాష్ట్ర మహిళా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ఆర్టిఐ కమిషనర్లు పీవీ శ్రీనివాస రావు, మోసిన పర్వీన, దేశాల భూపాల్, మీర్ల వైష్ణవి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,యాదగిరిగుట్ట దేవస్థాన ఈ ఈ ఊడెపు రామారావు ,వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పెండెం శ్రీనివాస్, తహసిల్దార్ దేశ నాయక్, ఎస్సై తక్యుద్దీన్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి ,మాజీ సర్పంచ్ పడాల చంద్రం, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి బోరెడ్డి ఉపేందర్ రెడ్డి, జర్నలిస్టులు, పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నూతనకల్.. ఆగస్టు 14 (ప్రభాతవార్త..

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.కాగా బుధవారం గురువారం రాత్రి భారీగా కురిసిన వర్షానికి మండల పరిధిలోని గుండ్ల సింగారం వద్దగల సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై గల బ్రిడ్జి పైనుండి నీరు పొంగిపొరలడంతో ప్రయాణికులకు ఆటంకం కలిగింది.మండల అధికారులు అక్కడికి చేరుకొని వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రవహిస్తున్న వరద దగ్గరకు, మట్టితో కట్టిన పాత ఇండ్ల వద్దకు, వరదలో చేపలు పట్టడానికి ప్రజలు వెళ్లవద్దని,వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని,భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు సూచించారు. ఈ



కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీఓ సునీత, ఎస్సై నాగరాజు ఆర్ ఐ, పంచాయతీ కార్యదర్శి శర్మ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యాలయానికి మహనీయుల చిత్రపటాల బహుకరణ

నాగారం ఆగస్టు 14(ప్రభాత వార్త

నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సంపేట వీరభద్రం ఆయన కుమారుల సహకారంతో స్వచ్ఛందంగా గురువారం డి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి మహనీయుల చిత్రపటాలను బహుకరించారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామా



అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తామని అన్నారు.అనంతరం ఆయనను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాక లింగమల్లు,దేవరకొండ నవీన్, రావుల వినయ్,జానయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్ నాగరాజు,గణేష్,ఎల్లయ్య పాల్గొన్నారు

# ట్యాంక్ బండ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

నాగారం ఆగస్టు 14 (ప్రభాత వార్త

హైదరాబాద్ లోని ట్యాంక్ బండ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొక్కపురీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 న పాపన్న గౌడ్ జయంతి నీ పురస్కరించుకొని విగ్రహ ప్రతిష్టాపన కు భూమి పూజ చేయాలి అని కోరారు.లేని పక్షంలో 33 జిల్లాల గౌడ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో



ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు.విగ్రహ ప్రతిష్టాపన కు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సహకరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మొగలగాని అనిల్ ఆనంతుల సత్తయ్య లింగయ్య నాగరాజు శ్రీను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి



మోతె..ఆగస్టు 14 (ప్రభాత వార్త.

.దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ , సమైక్య భారతావనికి చిహ్నంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగర వేయాలని మండల బిజెపి అధ్యక్షుడు భూక్య శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండల బిజెపి నాయకులు ,కార్యకర్తలు బైక్ లపై హుస్సేన్ బాద్ నుండి మోతె మండల కేంద్రం వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరుగు మధు, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, బానోత్ శ్రీను, ఉప్పుల రామచంద్రయ్య, బొంత వెంకటేశ్వర్లు, నవిలే లింగయ్య, ధర్మారెడ్డి, కృష్ణమూర్తి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 14, (ప్రభాతవార్త:



పేద ఆర్యవైశ్యులకు ఆపద వస్తే అండగా నిలవాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన పేదింటి సరస్వతి పుత్రుడు కొణతం సాయి కార్తికేయ ప్రతిభ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.సాయి కార్తికేయ తండ్రి అనారోగ్యంతో మరణించడంతో తల్లి రోజు వారి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ సాయి కార్తికేయను చదివిస్తున్నారు.ఇటీవల కార్తికేయ అమ్మమ్మ కూడా అనారోగ్యంతో మరణించడంతో ఆర్యవైశ్యుల సహకారంతో దహన సంస్కారాలు సైతం నిర్వహించారు. .అండగా నిలిచిన దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురం నాగరాజు,సాయి కార్తికేయ లు ఉన్నారు.

# నేడు నూతన జిల్లా గ్రంథాలయ భవన శంకుస్థాపన

సూర్యాపేట టౌన్, ఆగస్టు 14, (ప్రభాతవార్త:

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయం లో గల పాత గ్రంథాలయ స్థలము లో నూతనముగా జిల్లా గ్రంథాలయ భవనం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు గురువారం ఒక ప్రకటన లోతెలిపారు. సుమారు ఒక కోటి 50 లక్షల వ్యయంతో సుమారు 700 గజాల స్థలం లో కమ్యూనిటీ హాల్,కార్యాలయం, గ్రంథాల పుస్తక స్టోరేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట పట్టణ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

# ఉప్పొంగిన వాగులు స్తంభించిన రాకపోకలు

పెన్ పహాడ్, ఆగస్టు 14 ( ప్రభాత వార్త)

మండల పరిధిలోని అన్నారం వెళ్లే రోడ్డు లోని పొట్లపహాడు వద్ద వాగు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎంపీడీవో జానయ్య పరిశీలించారు. దీంతో ఎంపీడీవో ఆయా ప్రాంతాలను పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లి, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అవసరమైతే సహాయం కోసం అధికారులను సంప్రదించాలని సూచించారు.అధికారులు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.పొంగిపొర్లుతున్న వాగుల కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ప్రజలు అప్రమత్తంగా ఉండి, సహాయక చర్యలకు సహకరించాలని కోరారు.

## సూర్యాపేట వార్త

# ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



తిరుమలగిరి ఆగస్టు 14 (ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం మేలుకొలుపు అధ్యక్షులు బాలకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో బీసీలకు 42 రిజర్వేషన్ ప్రకారం సుమారు తెలంగాణ స్టేట్ లో 25 లక్షల నుండి 30 లక్షల జనాభా ఉన్న వడ్డెరలు ఒక ఎమ్మెల్యే గాని ఒక మంత్రి గాని లేకపోవడం అత్యంత బాధాకరం అని తెలిపారు. రాజకీయ పార్టీలు వడ్డెర నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సతీష్, రాజు, గొలుసుల మహేష్, సైదులు, రామచంద్రు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

తిరుమలగిరి ఆగస్టు 14 (ప్రభాతవార్త



79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తిరుమలగిరి పట్టణ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగాయాత్ర నిర్వహించారు. తిరుమలగిరి పాత ఊరు నుండి ఎక్స్ రోడ్ వరకు ఈ యాత్రలు ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు వేల్పుల బంగారురాజు తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు అధ్యక్షులు మేకల శ్రీనివాస్ రెడ్డి ఇన్చార్జి కూరాకుల వెంకన్న ప్రధాన కార్యదర్శి కొండ సోమయ్య బొల్లు మల్లయ్య మూల వెంకట్ రెడ్డి వేల్పుల శ్రీనివాస్ నిర్మల మల్లయ్య వేల్పుల రమేష్ శ్యామ్ శెట్టి శ్యామ్ .శ్యామ్ శెట్టి సిద్ధార్థ. అయితే శ్రీనివాస్ చీమల సోమయ్య బెల్లి కొమరయ్య రూపాని వెంకన్న నాగుల గాని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పాదయాత్ర

నూతనకల్... ఆగస్ట్ 14 (ప్రభాతవార్త.



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని పాల్వాయి జగదీష్ అన్నారు గురువారం సిద్దిపేట నుండి కొండగట్టు అంజన్న స్వామి దేవస్థా నం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నానని వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీని ఆదుకున్న నాయకుడని భువనగిరి ఎంపీని గెలిపించడంలో రాజగోపాల్ రెడ్డి పాత్ర ఎంతగానో ఉందని తెలిపారు కష్టపడి పార్టీని పార్టీ నాయకులను కాపాడిన నాయకునికి మంత్రి పదవి ఇవ్వాలని. అంజన్న స్వామి కనికరించి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ప్రభుత్వం ఇచ్చే విధంగా చూడాలని ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు

## అమెరికా సామ్రాజ్యవాదంకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

*చౌటుప్పల్, ఆగస్టు 14 ప్రభాతవార్త*

సామ్రాజ్యవాద అమెరికాకు భారత్ తలొగ్గిందని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం ఆయన చౌటుప్పల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ భారత్‌పై అమెరికా వేస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అమెరికా 50 శాతం సుంకాలను మోపిందని, ఇప్పటికే ఎగుమతులు పడిపోయాయన్నారు. సుంకాల భారంతో విదేశాల్లో భారతీయ వస్తువులను ఎక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. అనంతరం సిపిఎం మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.



కార్యక్రమంలో సిపిఎం నాయకులు కల్లూరి మల్లేశం, బూర్గు కృష్ణారెడ్డి, గోశిక కరుణాకర్, గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, అంతటి అశోక్, తడక మోహన్, ఆదిమూలం నందీశ్వర్, కొండె శ్రీశైలం, శ్రీను, బాతరాజు దశరథ, శ్రీను, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, రేష్మ, సుదర్శన్, సంజీవ తదితరులున్నారు.

## ప్రమాదం జరగకుండా బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు

*మిర్యాలగూడ.ఆగస్టు 14 ప్రభాతవార్త*

రెండు రోజులుగా మిర్యాలగూడ లో కురుస్తున్న అకాల భారీ వర్షాల కారణంగా ముంచెత్తిన కాలువలు వరదలు ప్రజలకు ప్రమాదంగా మారకుండ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆదేశాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంలో, అన్ని మండలాలలో డ్రైనేజ్ కాలువలను, కాలువల వరదనీటిని మళ్ళించి జేసీబీలతో శుభ్రం చేయించారు. అలాగే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చారు. దీంతో ప్రజలు వారిని అభినందించారు. గతంలో వర్షాలు వచ్చినప్పుడు వరద నీటితో చాలా ఇబ్బందులు పడేవారు, అత్యవసర సమయంలో కాంగ్రెస్ నాయకులు



ప్రజల పక్షాన నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, వార్డు ఇన్చార్జిలు గోదాల జానకి రామ్ రెడ్డి. ఎండి.మొయిజ్, షేక్ అబ్దుల్లా, గుండు నరేందర్, గాలం శ్రీనివాస్, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, కిరణ్, నర్సింహారెడ్డిలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## అల్లులు పారుతున్న చెరువులు

### ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు

### గ్రామాలన్నీ జలమయం

*మేళ్లచెరువు 14 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాలలో గత మూడు రోజుల నుంచి కుండపోతగా భారీ వర్షాల వల్ల గ్రామాలన్నీ ఎటు చూసినా ఎక్కడ చూసినా జలమయంగామారిపోయాయి. మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల పెద్ద చెరువు, చిన్న చెరువు, వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులన్నీ పొంగి పొర్లుతూ అలుగులు పా రుతు రాకపోకలకు పూర్తి స్థాయిలో అంతరాయం ఏర్పడింది. కందిబండ సమీపాన మేళ్లచెరువు.. కోదాడ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న పెద్ద బ్రిడ్జిల వ ద్ద నీటి ప్రవాహం ఉధృతమైంది. రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. నల్లబండగూడెం గ్రామపరిధిలోగల బ్రిడ్జి నీటి ప్రవాహంతో కూలిపోయింది. రామా పురం, రేవూరు, హేమ్లతండా గ్రామాలపరిధిలో గల వాగులు, వంకలు ఉధృతంగా రహదారులన్నీ జలమయ్యాయి. ఎర్రగట్టుతండా వద్ద నీటి ప్రవాహంతో రోడ్డు అంతా కోతకుగురై రాకపోకలు స్థంభించాయి. అన్ని గ్రామాల పరిధిలోగల ఇటీవల వేసిన వరిపైర్లు జలమయం అయ్యాయి. నీట మునిగాయి. భారీ వర్షాల వల్ల పాతగోడలు, వెనుకటి రోజుల గోడలు కూలిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను, గ్రామాలను, చెరువులను, ప్రవహిస్తున్న వాగుల ను మండల అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశీలిస్తున్నారు. ప్రజలు చేపల వేటకు



వెళ్లవద్దని, పశువులు, మేకలు, గొర్రెలు మేతకు పొ లాలకు, వ్యవసాయ భూముల వద్దకు వెళ్లకూడదని, పురాతనమైన పాత ఇండ్లలో నివాసం ఉండవద్దని, ప్రయాణాలను రద్దు చేసుకోవాలని, పిల్లలను, చిన్నారులను ఇంటి నుంచి బయటకు పంపవద్దని, ఇంకా రెండు, మూడురోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని అధికారులంతా ప్రజలకు వివరిస్తున్నా రు. అత్యవసర సమయంలో మండలస్థాయి అధికారులకు గానీ, గ్రామ కార్యదర్శులకుగానీ వెంటనే సమాచారం ఇచ్చినట్లయితే అన్ని విధాలుగా ప్రభుత్వ యంత్రాంగం రాత్రింబవళ్లు సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ,తహసి ల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి,ఎస్ఐ పరమేష్,ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్‌తోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, అన్నిశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సాయి సన్నిధిన పారాయణములు, అర్చనలు

*మేళ్లచెరువు ఆగష్ట్ 14 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పారాయణములు, అర్చ నలు, అభిషేకములు, మంగళ హారతులు, పల్లకీసేవలు, శ్రావణ పూజలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధన లు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్దనశర్మ,శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం దాసోహం

*హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త*

అమెరికా సామ్రాజ్యవాద దేశానికి మన దేశంలోని మోడీ ప్రభుత్వం దాసోహమై భారతదేశ అభివృద్ధిని తాకట్టుపెడుతుందని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శీతల రోషపతి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని హమాలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం మనదేశంపై 50శాతం సుంకం విధించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. ఒకవైపు మనదేశం నుంచి ఎగు మతి అయ్యే వస్తువులపై అధిక శాతం సుంకాలు విధిస్తూ అమెరికా దిగుమతి చేసే వస్తువులపై జీరో సుంకాలు ఉండాలని పేర్కొంటూ మన ప్రభుత్వాన్ని ఆదేశించడం సరైన విధానం కాదని అన్నారు. ప్రపంచ అగ్రదేశంగా అమెరికా ఇతర దేశాలపై పెత్తనం చెలాయిస్తూ తాము తయారు చేసిన వస్తువులు, అణ్వాయుధాలు ఇతర దేశాలకు అమ్ముకుంటూ అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం మనదేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణ యాలు చేస్తూ కార్మికులకు, రైతులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరించడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిఎన్‌టియుసి నాయకులు గుం డెబోయిన వెంకన్న,రామయ్య,వెంకటేశ్వర్లు,రాజేష్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ముత్యాలమ్మ దేవాలయ ఆర్చీ పనులు ప్రారంభం



*చౌటుప్పల్, ఆగస్టు 14 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయ ముఖద్వార నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. మేజర్ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత జ్ఞాపకార్థం మాజీ మున్సిపల్ సిపిఎం ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సందగళ్ల సతీష్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, దండ అరుణ్‌కుమార్, బత్తుల విప్లవ్‌కుమార్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, అన్నమోని గోవిందరాజు, తోర్పునూరి రవి, కాసుల వెంకటేశం తదితరులున్నారు.

## 108 వాహనంలో సుఖ ప్రసవం

*చౌటుప్పల్, ఆగస్టు 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో 108 సిబ్బంది సమయస్ఫూర్తితో గర్భిణీ మహిళ వాహనంలోనే సుఖ ప్రసవం అయిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మండలంలోని దండ ుమల్కాపురం గ్రామానికి చెందిన మీనాక్షి పురిటినొప్పులతో బాధపడుతూ తెల్లవారు జామున 108 వాహనంలో చౌటుప్పల్‌లోని సిహెచ్‌సికి వస్తున్నారు. కానీ 108లోనే తీవ్రమైన పురిటినొప్పులతో బాధపడుతుండటాన్ని గమనించిన ఈఎంటి విజయ్‌కుమార్ గర్భినీ పడుతున్న ఆవస్థలను చూసి అంబులెన్స్‌లోనే కాన్పు చేసి అందరి మన్ననలను పొందారు. మీనాక్షి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం కోసం చౌటుప్పల్‌లోని సిహెచ్‌సికి తీసుకెళ్లారు. సమయస్ఫూర్తిగా వ్యవమారించి కాన్పు చేసిన ఈఎంటి విజయ్‌కుమార్, పైలెట్ లింగస్వామిలను కుటుంబ సభ్యులు ప్రశంసించారు.

## విద్యార్థులు ఇష్టంతో విద్యను అభ్యసించాలి

*చౌటుప్పల్, ఆగస్టు 14 ప్రభాతవార్త*



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. స్థానిక కస్తూరిబా పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆద్వర్యంలో చిక్క శ్రీను సహకారంతో జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినీలకు సమకూర్చిన టీ షర్టులు, షూజ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు తిరందాసు జగన్నాథం, అతహార్‌పాషా, సిలివేరు మంగయ్య, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, చింతల ప్రభాకర్‌రెడ్డి, సంపూర్ణాచారి, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఖిబెట్ సోర్సింగ్‌ఖి సిబ్బందా మజాకా

*భువనగిరి ,ఆగస్టు 14 ప్రభాతవార్త:*

సివిల్ సప్లై కార్పొరేషన్లో ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఇష్టారాజ్యంగా మారింది. ఏండ్లకేండ్లు ఇక్కడే పాతుకుపోయిన పలువురుఖిఆడిందే ఆట.. పాడిందే పాటఖి అన్చందంగా యాదాద్రి జిల్లాలో పరిస్థితి తయారైంది. ఇటీవల రీకన్సిలేషన్ పేరిట ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి ముక్కు పిండి ఔట్సోర్సింగ్ సిబ్బందిలో కొంతమంది అందిన కాడికిముడుపులుదండుకుంటున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణకు ఆదేశించారు. ముడుపుల బాగోతం వెలుగులోకి వస్తే తమ బండారం బట్టబయలు అవుతుందేమోనని ధాన్యం కొనుగోలు సెంటర్ ఇంచార్జి లకు ఫోన్లుచేసిబ్రతిమలాడుకోవడంతోపాటు తాము ఎవరికి ఎక్కడ డబ్బులు ఇవ్వలేదన్నట్లుగా లిఖిత పూర్వకంగా సదరు ఉన్నతాధికారికి ఇవ్వాలంటూ పావులు కదపడం గమనార్హం. ఈ సంఘటన మరువక ముందే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన దాన్యం కొనుగోలు కేంద్రంలో బినామి రైతులను సృష్టించి లక్షల రూపాయలను కాజేసిన సంఘటన వెలుగులోకి రావడంతో ఔట్సోర్సింగ్ సిబ్బంది బాగోతం రాష్ట్ర విజిలెన్స్ ,ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాలకు చేరింది. ఈ వ్యవహారంపై తొలత విచారణ చేపట్టిన జిల్లా సహకార శాఖ అధికారులు బినామీ రైతుల పేరు మీద అదనంగా 500 బస్తాల ధాన్యమును నమోదు చేసి సుమారుగా 4 లక్షల 64 వేల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని జిల్లా ఉన్నతాధికారులకు



నివేదికలు అందజేశారు. ఈ అక్రమార్కులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ జిల్లా సివిల్ సప్లై సంస్థ మేనేజర్ నేరుగా వలిగొండ పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో సదరు సెంట్రల్ ఇంచార్జి నిర్వాహకరాలతోపాటు మరో ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదయ్యాయి . ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన సుమారుగా 4 లక్షల 64 వేల రూపాయలను సదరు అక్రమార్కుల నుంచి అధికారులు రికవరీ చేశారు . ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేకపోయినా, తెచ్చినట్లు మిల్లులకు ఎగుమతి చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించడం, ట్రక్ షీట్లల్లో పేర్కొన్న రైతుల పేర్లు కాకుండా బోగస్ రైతులకు డబ్బులు వెళ్లేలా రికార్డులు సృష్టించిన బాధ్యులను వదిలిపెట్టిన వ్యవహారంపై రాష్ట్ర విజిలెన్స్ శాఖకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్ శాఖ వలిగొండ మండలం సంగ్నే గ్రామంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రం నుంచి ఏ మిల్లులో కి ధాన్యం ఎగుమతి చేసిందో ,సదరు మిల్లులో కూపి లాగితే సుమారుగా 56 వేల బస్తాల ధాన్యం లేనట్లు గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా గుంత

*నూతనకల్... ఆగస్టు 14 ప్రభాతవార్త.*

... మండల కేంద్రం సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా గుంత ఏర్పడింది దీంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు గత కొద్దిరోజులుగా కురుస్తున్న వానలకు ప్రధాన రహదారి పక్కన (అమీర్ ఇంటి ముందు) గుంత ఏర్పడడంతో అక్కడ ఎలాంటి సూచిక సూచిక బోర్డులు కూడా పెట్టకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని తెలియని పరిస్థితి ఉందని స్థానికులు అంటున్నారు అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ

*పెన్ పహాడ్, ఆగస్టు14( ప్రభాత వార్త )*

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం. అన్నారం బ్రిడ్జి. దూపాడు గ్రామాలలో గురువారం బోనాల పండుగ నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు బోనాలతో ఊరేగింపు ద్వారా వెళ్లి గ్రామ దేవతల వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఆయా గ్రామాల ప్రజలు కొలుస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. ముత్యాలమ్మ. బొడ్రాయి చుట్టూ ప్రభ బండ్లతో ప్రదక్షణం చేశారు. నాగులపాటి అన్నారం. అన్నారం బ్రిడ్జి గ్రామాలలో సొంత ఖర్చులతో బోనాల పండుగ కనకదుర్గమ్మ పండగ నిర్వహించిన దాత తండ ఎల్లయ్య ను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు. గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

*మోతె ఆగస్టు 14 ప్రభాత వార్త.*



.కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం మోతె మండల కేంద్రము లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు మిక్కిలిని సతీష్ బాబు, శంకర్ నాయక్, ఈ పద్యక్షులు జానీపాషా, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బొర్ర సతీష్, పగడాల వెంకటరెడ్డి, వెంకటేశం ,ముత్తయ్య, గాంధీ, నరసయ్య ,జగన్ ,సతీష్, ఉపేందర్ దిలీప్ ,వెంకన్న ,కృష్ణా, నవీన్ పాల్గొన్నారు

## పరిశ్రమలలో ఉద్యోగుల భద్రత ప్రమాణాలు పాటించాలి

*సూర్యాపేట, ఆగస్టు14, ప్రభాతవార్త:*




కలెక్టర్ ఛాంబర్ లో గురువారం ప్రమాదకర పరిశ్రమలు,హజార్డస్ ఇండస్ట్రీస్ కెమికల్, ఫార్మా ,పై వివిధ భాగాల ఉన్నత స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రత ప్రమాణాలు పాటించకుండా కంపెనీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. . ఈ తనిఖీల ద్వారా సురక్షితమైన పని వాతావరణం కల్పించి,పరిశ్రమల్లో సున్నా ప్రమాద లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. అంతకుముందు ఫ్యాక్టరీ స్ డిప్యూటీ ఇన్స్ పెక్టర్ శ్రీదేవి సూర్యాపేట లోని సువెన్ ఫార్మా, నామవారం లోని పైప్ లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, చివ్వేంల లోని రావు స్ ఫార్మా, నల్లబండగూడెం లోని ఫోరస్ ఫార్మా, కోదాడ లోని మేఘ గ్యాస్ లకు సంబందించిన తనిఖీ వివరాలను వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ కృష్ణ రెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, లేబర్ డిప్యూటీ కమిషనర్ అరుణ, బాయిలర్ ఇన్స్పెక్టర్ భీమారావు,ఇండస్ట్రీస్ ప్రతినిధులు పాల్గొన్నారు

## పాక్స్, డీసీసీబీల కమిటీల పదవీ కాలం పొడిగింపు

*భువనగిరి, ఆగస్టు 14 (ప్రభాతవార్త):*

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ,తెలంగాణ రాష్ట్ర సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంక్ మేనేజింగ్ కమిటీల పదవీ కాలాన్ని మరోసారి పొడిగించింది. ఈ మేరకు వ్యవసాయ సహకార శాఖ జిఓ ఆర్ టి నెంబర్ 386ను గురువారం జారీ చేసింది.సహకార సంఘాల కొత్తగా పునర్వ్యవస్థీకరణ, రెవెన్యూ మండలాలు, జిల్లాల సవరణ కారణంగా ఎన్నికలు తక్షణం నిర్వహించడం సాధ్యం కాదని, సహకార సంఘాల రిజిస్ట్రార్ ప్రభుత్వానికి నివేదించారు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం, తెలంగాణ కోఆపరేటివ్ సొసైటీ చట్టం 1964 సెక్షన్ 32(7)(ఏ) ప్రకారం ప్రస్తుత పర్సన్ ఇంచార్జి కమిటీల పదవీ కాలాన్ని తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పొడిగించాలని నిర్ణయించింది.పనితీరు లోపం, అవినీతి, అనర్హత వంటి కారణాల వల్ల అవసరమైతే రిజిస్ట్రార్ కొత్త పి ఐసిని నియమించవచ్చునని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.నియమిత పిఐసిలు అన్ని చట్టబద్ధ విధులు, సమాజ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 108 సహకార సంఘాలు పాలకవర్గాల పదవీకాలం గత ఫిబ్రవరి 14 ముగిసింది. ఈ పదవీ కాలాన్ని మరో ఆరు మాసాలు పొడిగిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం సాయంత్రం పదవీకాలం ముగించాల్సి ఉంది .ఎన్నికలు నిర్వహించే వాతావరణం లేకపోవడంతో మరోసారి సహకార సంఘాల పదవీకాలం పొడిగిస్తూ ప్రభుత్వం గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఒగ్గు కళాకారుడు బీర్ల బుచ్చయ్య మృతి

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఒగ్గు కళాకారుడు బీర్ల (కోరే) బుచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బుచ్చయ్య మరణం ఒగ్గు కళామండలికి తీరని లోటుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, కురుమ సంగం ప్రధాన కార్యదర్శి బండ శివాజీ నాయకులు పంజాల నర్సయ్య, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేష్, ఎలగందుల సైదులు, కోరే పాండు, కొంగరి పరుశరాములు, రంగ పరుశరాములు, పంజాల కాశీనాథ్, కోరే అశోక్, బండ సత్తయ్య, పోలేపాక నరేశ్, తొండల అనిల్, కోరే మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంచాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

*మిర్యాలగూడ. ఆగస్టు 14 ప్రభాతవార్త*



నిరంతర వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ తరఫున అవసరమైన మందులు సరిపడా అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం దామరచర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రి స్టాక్ రిజిస్టర్లు, మందులను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు పాము, తేలుకాటు వంటి వాటికి గురయ్యే ప్రమాదం ఉన్నందున అవసరమైన



ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ కేంద్రం పరిధిలో ఉన్న పాఠశాలలను ప్రతి గురువారం సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వాడపల్లి చెక్ పోస్ట్ పరిశీలించిన కలెక్టర్ బియ్యం, ఇసుక ,యూరియా అక్రమంగా బయటకు వెళ్లకుండా నిఘా పెంచాలని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని ఆదేశించిన కలెక్టర్ ఇరికిగూడెం వద్ద కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించారు. కార్యక్రమం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ జవహర్ లాల్, డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి





## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్..

**భువనగిరి, ఆగస్టు 14 ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డి సిపీ ఆకాంక్ష యాదవ్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షి ంచేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారుల, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జిల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని, దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, వాతావరణ హెచ్చరిక మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం జరగకుండా చూడాలన్నారు . రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పోలీస్, వైద్య, సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవిన్యూ,పోలీస్, ఇరిగేషన్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలన్నారు. వాగుల వద్దకు ప్రజలను వెళ్లకుండా చూడాలన్నారు. మూసి పరివాహక ప్రాంతాల నీటి ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**కోదాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:**
బుధవారం రాత్రి కోదాడ పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన పలు ప్రాంతాలను గురువారం స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పరిశీలించారు. తమ్మర బ్రిడ్జి వద్ద వాగు యొక్క ప్రవాహాన్ని పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వరద నీటిలో చెక్కిన శిరిడి సాయి నగర్ లో కలియతిరిగి ముంపుకు గురైన కుటుంబాల వారిని పరామర్శించారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎవరికి ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు తాము ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత విభాగాల అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**తుర్కపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త**



నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ దశల్లో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. లెంటల్ లెవెల్ వరకు పూర్తి అయి స్లాబ్ దశ వరకు పనులు జరుగుతున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇప్పటివరకు బిల్లు పడిందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసుకొని పని పూర్తయిన వెంటనే ఫోటో దిగి అప్లోడ్ చేస్తే సోమవారం మీ అకౌంట్లో డబ్బులు పడతాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిందా అని, వస్తే సన్న బియ్యం ఇస్తున్నారా అని, బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు



## నానో యూరియా డిఏపి రైతులకు అవగాహన

### వ్యవసాయ అధికారి సన్నీ రాజ్

**ఆగస్టు 14 ప్రభాతవార్త తిప్పర్తి**
తిప్పర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్ సెంటర్లో యూరియా మరియు డిఏపి ఇతర ఎరువులకు వచ్చిన రైతులకు తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజు నానో ఏరియా నానో డీఏపీ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ ఇది రైతులకు ఎన్నో రకాల లాభాలు ఉంటాయని అన్నారు అన్నదాతలకు నానో ఏరియా డీఏపీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇది పంట దిగుబడి పెంచడంతోపాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని. అంతేకాకుండా రైతు శ్రమను కూడా తగ్గిస్తుందని అన్నారు. రైతులకు ఉన్న సందేహాలను అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ. పిఎసిఎస్ సిబ్బంది వివిధ గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు

## 11 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడుకి ఉరి శిక్ష విధింపు

### తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ప్రభాతవార్త ఆగస్టు 14**
నల్లగొండ జిల్లా కేంద్రం లో 2013 ఏప్రిల్ 28న వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 11 ఏళ్ల మైనర్ బాలికపై మన్యం చెల్క లోని హైదర్ ఖాన్ గూడ లో అత్యాచారం చేసి, చున్నీతో ఉరి వేసి చంపి మురికి కాలవలో పడేసిన కేసులో నిందితుడు మహమ్మద్ ముక్రం పైన మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు, నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో గ్న/బ 376తి, 302, 201 ।శిది సెక్షన్లు, అలాగే శివీదిళీవీ చట్టం 2012లోని సెక్షన్ 6 కింద కేసు నమోదు చేసి పూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, నేడు తిదీరి॥ కమ్ శీది/శీగి కోర్టు !! అత్యాచారం మరియు శివీదిళీవీ కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి, తీర్పులో భాగంగా మర్డర్ కేస్ లో మరణశిక్ష మరియు శివీదిళీవీ కేస్ లో మరణశిక్ష (డబల్ డెత్ పెనాల్టీ ) మరియు రూ.1,10,000 జరిమానా విధించగా, బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారనీ జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు అని అన్నారు. అలాగే ఎలాంటి కేసులో అయిన సాక్షులను భయపెట్టడం గాని, తప్పుదోవ పట్టించడం గాని మరియు రాజీ పడాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని, అట్టి వారి పై చర్యలు తప్పవని తెలిపారు. ఇలాంటి పోక్సో కేసులలో ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కేసులో సరి అయిన సాక్ష ్యదారలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ విజయ కుమార్ దీళీశి, అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరించిన శివరాం రెడ్డి, నల్గొండ దీళీశి, సిఐ రాజశేఖర్ రెడ్డి,1 టౌన్ పీఎస్, శీ। గుత్తా వెంకట్ రెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కందుగుల శ్రీవాణి, దామోదరం శ్రీవాణి మరియు వేముల రంజిత్ కుమార్, దిదీప్బీ వెంకటేశ్వర్లు, రాంబాబు లైజన్ అధికారులు, శి. నరేందర్, వి. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నిందితునికి మరణ శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులకు మరియు పబ్లిక్ ప్రాసెక్యూటర్స్‌కు, మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోలీసు వ్యవస్థ మరియు న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకం, విశ్వాసం ఈ తీర్పుతో కలిగిందని హర్షం వ్యక్తపరిచారు.

## ఏటీఎం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనరసింహారెడ్డి

**భువనగిరి రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త:**




మండల పరిధిలోని చందుపట్ల గ్రామం పిఎసిఎస్ సంఘం ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటుచేసిన ఏటీఎంలను పిఎసిఎస్ బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మీ ్మనరసింహారెడ్డి ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిడిసి కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యాలయాల పరిధిలోని చందుపట్ల, చీమల కొండూరు, వీరవల్లి గ్రామాలలో నూతనంగా ప్రారంభించిన ఏటీఎంలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్ రెడ్డి, సుబ్బూరి మహేందర్, పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, గంధ మల్ల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, చింతల వెంకటరెడ్డి, నల్ల లక్షి ్మ, బూరుగు సౌజన్య, పెద్దింటి మల్లారెడ్డి, భువనగిరి సావిత్రమ్మ, సీఈఓ నల్లమాస రాములు,

# దేశభక్తి,జాతయ భావం పెంచడమే లక్ష్యంగా తిరంగా ర్యాలీ

*నార్కెట్పల్లి, ప్రభాతవార్త ఆగస్టు 14*

దేశంపై ప్రేమను చాటి దేశ ప్రజలలో జాతీయ భావాన్ని పెంచడమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నార్కెట్పల్లి పట్టణంలో 70 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన తిరంగా ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ భారత పౌరుల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ పహల్గాం ఉగ్రదాడికి బాధ్యులైన ఉగ్రవాదులను ఏరివేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాన్ని చేపట్టి పాకిస్థాన్లోని 9 ఉగ్రవాద స్థావరాలను కూల్చి తన సైనిక సత్తాను చాటిన భారత సైన్యం సేవలను గుర్తిస్తూ దేశంలోని అంతర్గత ఉగ్రవాదాన్ని నిర్మూలించాలంటే పౌరులకు దేశంపై ప్రేమను పెంచడమే మార్గమని గుర్తించిన ప్రధాని దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో తిరంగా ర్యాలీ నిర్వహించి పౌరులని చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఆదేశానికి చెందిన డైరీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులను మన దేశంలో అమ్ముకునేందుకు అవకాశం కల్పించాలని కోరడంతో దానివల్ల భారతదేశంలోని రైతులు, పాడి పరిశ్రమపై ఆధారపడిన కోట్లాది కుటుంబాలు రోడ్డున పడతాయనే ఉద్దేశంతో మన ప్రధాని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగకుండా చర్చలు కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశానికి వెన్నెముకైనా రైతుల



విషయంలో ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని దేశ ప్రధాని భీష్మించుకు కూర్చున్నారని పేర్కొన్నారు. అన్ని రంగాలలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మోడీకి మన వంతుగా నిత్యం సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువతది కీలక పాత్రని అలాంటి యువత గంజాయి, మద్యం తదితర చెడు మార్గాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నాశనం చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి పోలీసువారికి సమాచారం అందిస్తే గంజాయి రహిత దేశభక్తి, జాతీయ భావం, క్రమశిక్షణ కలిగిన మంచి పౌర సమాజాన్ని తీర్చిదిద్ది భారతదేశాన్ని ప్రపంచ నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దాలనే మన ప్రధాని సంకల్పానికి సహాయం చేద్దామని సూచించారు. విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజలతో గంజాయి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. నల్గొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు గంజాయి సేవించిన, రవాణా చేసిన, అమ్మిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తున్నట్టు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా నార్కెట్పల్లి పరిసర ప్రాంతాల ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నార్కెట్పల్లి సెంటర్లో ప్రతినిత్యం జాతీయ గీతాలాపన చేస్తున్న జనగణమన ఉత్సవ సమితి అధ్యక్షులు కన్నెబోయిన నర్సింహ తో పాటు సమితి సభ్యులను శాలువాతో సత్కరించారు. బిజెపి మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మోడీ పిలుపుమేరకు నార్కెట్పల్లిలో చేపట్టిన తిరంగా యాత్రలో పాల్గొని విజయవంతం చేసిన మహాత్మ జ్యోతిబాపూలే, కృష్ణవేణి టెక్నో, శ్రీ చేతన పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు, 70 మీటర్ల జాతీయ జెండాను సమకూర్చిన జనగణమన ఉత్సవ సమితి సభ్యులు, నార్కెట్పల్లి పట్టణ, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, మల్లేబోయిన రామలింగం, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్ రావు ,ముంతా నరసింహ, మునుకుంట్ల గణేష్ ,వడ్డగోని రామలింగం, కల్లూరి కార్తీక్ ,మునుగోటి ప్రసాద్ ,నల్లగొండ నాగరాజు, పల్లెర్ల నాగరాజు, పల్లెర్ల సత్యనారాయణ ,యువ మోర్చా నాయకులు పాలకూరి రమేష్, పామనుగుడ్ల శివ, ఉండ్రాతి ఆంజనేయులు ,లింగాల నవీన్, పుల్లెంల నవీన్ ,ఉండ్రాతి సాయి, ఉండ్రాతి అంజి,నలం శివరాం తదితరులు పాల్గొనడం

## రమణమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 14*

చెరువుగట్టు గ్రామానికి చెందిన వారాల రమణమ్మ గురువారం ఆనారోగ్యంతో మరణించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆమె పార్థీవ దేహానికి పూల మాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఆర్థిక సాయం చేసారు.ఆయన వెంట వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తోలిపారు.

## సతీష్ కుటుంబానికి అండగా ఉంటాం

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 14*

చెర్వుగట్టు గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ వారాల సతీష్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు గ్రామ తాజా మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ.గురువారం సతీష్ మాతృమూర్తి రమణమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.ఆమె పార్థిహ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట దాసోజు కోటి,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 30 నుండి ఎం జి యు డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఇన్సంట్ పరీక్షలు .

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 14*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఆరవ సెమిస్టర్ లో కేవలం ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అయిన వారు ఇన్సంట్ అవకాశాన్ని అందిపుచ్చుకొని దరఖాస్తు చేసుకున్న వారికి 30 ఆగస్టు 2025 నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు సి ఓ ఈ ఉపేందర్ రెడ్డి తెలిపారు.కేవలం ఒకే సబ్జెక్టు లో ఫెయిల్ అయిన వారికి మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## నర్సమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 14*

మండలం బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన బొల్లురి నర్సమ్మ ఇటీవలిమృతి చెందారు.గురువారం దశదినకర్మకి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు.

## అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న

*నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఆగస్టు 14*

అన్ని దానములకన్నా అన్నదానము మిన్న అని, అటువంటి



సత్కార్యానికి శ్రీకారం చుట్టిన మనం స్వచ్ఛంద సంస్థ నేటితో 350 రోజులు ప్రతి నిత్యం అనాధలకు అభాగ్యులకు పట్టణ కేంద్రంలో ఒక్క పూట కడుపునిండా అన్నం పెట్టాలనే సంకల్పంతో చేపట్టిన కార్యక్రమం ఎంతో గొప్పదనిఆ సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు అన్నారు.గురువారం గ్రామానికి చెందిన బండారు రాంబాబు పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిస్సహాయులకు, బాటసారులకు బిక్షాటన చేసే వారికీ 100మందికి అన్నదానం చేశారు.ఇంతితై వటుడింతై అన్న చందాన కొద్ది పాటి నిధులతో ప్రారంభించిన కార్యక్రమం నేటికి 350 రోజులకు చేరుకోవడం ఎంతో ప్రశంసనీయమని రాంబాబు అన్నారు.ఎండని వానని లెక్కచేయక మనం స్వచ్ఛంద సంస్థ అన్నదానం ఆపకుండా అభగ్యుల ఆకలి తీర్చుస్తున్నదని అభినందించారు.వీరి సంకల్పం గొప్పది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి లింగం గౌడ్, పుల్లంల వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

*హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామం నుండి మట్టపల్లి కి వెళ్లే దారిలోని అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులని వెంటనే అధికారులు పూర్తి చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. గురువారం మండల సిపిఎం పార్టీ నాయకులు మండల పరిధిలోని శ్రీనివాస పురం,అమరవరం, అంజలిపురం నుండి యాతవాకిళ్ళ ,మఠంపల్లి వైపు వెళ్లే దారిలోని అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంతో బ్రిడ్జి పనులు పూర్తి చేయకుండా ఆగిపోయాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి పనులు పూర్తి చేసి రైతులను, ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తంగేళ్ల గోపరాజు, చౌరి నవీన్, సైదులు,నాగేశ్వరరావు ,మట్టయ్య, రాంబాబు, లక్ష్మమ్మ ,భద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తుమ్మువ్వెన్నెల జెండాలతో తిరంగా ర్యాలీ

**నేరేడుచర్ల ఆగస్టు 14 ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగా యాత్ర పిలుపు మేరకు నేరేడుచర్ల లో గురువారం సాయంత్రంభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోతిరంగార్యాలీనిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి నుండి పురవీధులలో జాతీయ పతాకాలు చేతపట్టి దేశభక్తి నినాదాలతో నిర్వహించిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది .ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణ. మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి లుమాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశ ఐక్యతను జాతీయతను గౌరవాన్ని కాపాడాలని, విదేశీ వస్తువులను బహిష్కరించి, స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.ఈ తిరంగా ర్యాలీలో బిజెపి నాయకులు రమావతు నర్రి నాయక్, బాల వెంకటేశ్వర్లు ,సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, తాళ్లూరి రమేష్ నాయుడు ,తాళ్ల నరేందర్ రెడ్డి , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి ,కాలం నాగయ్య, ఉరిమ ళ్ల రామ్మూర్తి , జూలురి అశోక్ , అంబటి నాగేశ్వరరావు, కొత్త లక్ష్మణ్, గరిణె సతీష్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, భరత్ గౌడ్,దేవిరెడ్డి నాగిరెడ్డి , అనిల్ గుప్తా, ఉపేంద్రచారి , నరసింహారావు, శ్రీనివాసచారి, రాము , లక్ష్మణ్, విమల, కృష్ణవేణి, అరుణ తదితరులు పాల్గొన్నారు

## అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం దాసోహం

*హుజూర్నగర్టౌన్ ఆగష్ట్ 14 ప్రభాతవార్త*

అమెరికా సామ్రాజ్యవాద దేశానికి మన దేశంలోని మోడీ ప్రభుత్వం దాసోహమై భారతదేశ అభివృద్ధిని తాకట్టుపెడుతుందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శీతల రోషపతి అన్నారు. గురువారం హుజూర్నగర్ పట్టణంలోని హమాలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం మనదేశంపై 50శాతం సుంకం విధించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. ఒకవైపు మనదేశం నుంచి ఎగు మతి అయ్యే వస్తువులపై అధిక శాతం సుంకాలు విధిస్తూ అమెరికా దిగుమతి చేసే వస్తువులపై జీరో సుంకాలు ఉండాలని పేర్కొంటూ మన ప్రభుత్వాన్ని ఆదేశించడం సరైన విధానం కాదని అన్నారు. ప్రపంచ అగ్రదేశంగా అమెరికా ఇతర దేశాలపై పెత్తనం చెలాయిస్తూ తాము తయారు చేసిన వస్తువులు, అణ్వాయుధాలు ఇతర దేశాలకు అమ్ముకుంటూ అభివృద్ధి చెందుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం మనదేశంలో కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణ యాలు చేస్తూ కార్మికులకు, రైతులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరించడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి నాయకులు గుం డెబోయిన వెంకన్న,రామయ్య,వెంకటేశ్వర్లు,రాజేష్,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన

నేరేడుచర్ల ఆగస్టు 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ భవన నిర్మాణానికి గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రంథాలయ భవనం, కంప్యూటర్స్ ఏర్పాటుకు రూ 34 లక్షలు అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ 12 లక్షల మంజూరైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీముద్దీన్, అజయ్, కృష్ణా రావు, బుజ్జి, దోరేపల్లి రవి, గోపి, అజయ్, అచ్చయ్య, అజిత్, మాలోతు నాగు, కర్ణాకర్, వెంకన్న లు పాల్గొన్నారు.


## రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

*గరిడేపల్లి, ఆగస్ట్ 14, ప్రభాతవార్త :*

ప్రాథమిక సహకార సంఘాల పరిధిలోని రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాయిని గూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెంలో సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులు రుణాలు పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని అదే సమయంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు. సంఘం పరిధిలో రైతులకు దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు.

## ముప్పన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతులతో పరుగులు తీస్తున్న కృష్ణ

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 14*



ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది ఈ అద్భుత దృశ్యాలను చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు,గురువారం రాత్రి ప్రాజెక్టుకు ముప్పన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతుల వెలుగుల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది,ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకులు సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది,ఇన్ ఫ్లో 172590క్యూసెక్కులుగా ఉంది,ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన డ్యాం26 రేడియల్ క్రస్ట్ ఐదు అడుగుల మేర ఎత్తి 2,02,956 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదలచేస్తున్నారు

## దేశ ఆత్మగౌరవ ప్రతీక జాతీయజెండా మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త, ఆగస్టు 14:*

భారతదేశ త్రివర్ణ పతాక జాతీయజెండా దేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గకేంద్రంలో ఉన్న ఆయన నివాసగృహంపై త్రివర్ణ పతాకాన్ని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎగురవేసి ఆయన మాట్లాడు తూ దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మనదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిస్తూ ముందుకు వెళుతుందన్నారు.ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపచేస్తూ అన్ని దేశాలకు మార్గదర్శకనేతగా మోదీ ఉన్నారని కితాబిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల నాటికి పార్టీ మరింత అభివృద్ధి చెంది అధికారంలో వచ్చే దిశగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.

## క్రెడిట్ కార్డ్ ల ద్వారా డబ్బులు ఇప్పిస్తానంటూ లక్షల్లో డబ్బు స్వాహా




*ఆగస్టు 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: క్రెడిట్ కార్డ్ ల ద్వారా కమిషన్ తీసుకోకుండా డబ్బులు ఇప్పిస్తాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బు స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు బుదవారం రోజున అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు తాను ట్రాన్సక్షన్ కి ఉపయోగించిన హెచ్ పి కంప్యూటర్ మానిటర్ డెల్ సిపియు హెచ్ డి ఎఫ్ సి స్వయిపింగ్ మిషన్ మరియు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి పి. నరసింహ రావు వివరాలను వెల్లడిస్తూ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన నిందితుడు నేరెళ్ల అరుణ్ తండ్రి: సదానందం (31) అను అతడు 2023 వ సంవత్సరంలో హన్మకొండ లోని రాయపురలో భద్రకాళి డిజిటల్ సేవ షాప్ పెట్టి తన యొక్క షాపులో ఆన్లైన్ అప్లికేషన్స్ చేసేవాడు

సంవత్సరంనర పాటు వారికి నమ్మకంగా ఉంటూ వారి క్రెడిట్ కార్డ్ బిల్లులు కట్టుతు మరియు క్రెడిట్ కార్డులు స్వైప్ చేస్తూ ఆలా బాధితుల డబ్బుల నుండి తన యొక్క క్రాప్ లోన్, తన అప్పులు కట్టి మరియు తన కుటుంబ సభ్యులకు కూడా డబ్బులు అడ్జస్ట్మెంట్ చేస్తూ కస్టమర్ల క్రెడిట్ కార్డుల నుండి సుమారుగా 28 లక్షల రుపాయలు వాడుకున్నాడు. కస్టమర్లు తరుచు ఫోన్ చేయడంతో వారికి రేపు మాపు అంటూ దాటవేస్తూ వచ్చాడు. ఆ తరువాత తనవల్ల కాకపోవడంతో కొన్ని రోజులు ఎటైన వెళ్లిపోతే కస్టమర్లు మరచిపోతారు అనుకోని తను వేసుకున్న పథకం ప్రకారం తన షాప్ క్లోస్ చేసి వెళ్లి ఇన్ని రోజులు విజయవాడలో ఉన్నాడు. ఈ రోజు తన షాప్ వద్దకు వచ్చి, షాప్ ఖాళీ చేస్తుండగ పోలీసులు నిందితుడి పట్టుకోని అదుపులోకి తీసుకోని, విచారించగా నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.

## టైమ్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 14:*

హాలియా మున్సిపాలిటీలోని టైమ్ పాఠశాలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడి జీవిత చరిత్ర, గోపికా లీలలు, మకరంద నాటకాలు, భక్తి గీతాలతో కార్యక్రమాన్ని అలరించారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు ధర్మం, న్యాయం, ప్రేమ, స్నేహం వంటి విలువలను మన జీవితంలో ఆచరించాల్సి న అవసరాన్ని గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ వర్ష ఈ వేడుకల ద్వారా పిల్లల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం అందరికీ పంచామృతం, ప్రసాదం పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్స్ మందా నరేందర్ రెడ్డి, కత్తి కోటి రెడ్డి ప్రిన్సిపాల్ శ్రీమతి వర్ష, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీ రామారంలో అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం

*నల్గొండ రూరల్ ఆగస్టు 14, ప్రభాతవార్త:*

నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామంలో గురువారం శ్రావణ మాస ముత్యాలమ్మ బోనాల్లు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి మట్టి కుండలో నైవేద్యం వండి, పసుపు కుంకుమలతో బోనం అలంకరించి, పత్తి వత్తులతో దీపారాధన, వేపాకులు పూల హారంతో ముస్తాబు చేసి డప్పు చప్పుళ్ల నడుమ నృత్య ప్రదర్శన చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం, వస్త్రాలు సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవతలైన కోట మైసమ్మ, ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు చల్లంగా ఉండాలని, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో గ్రామ ప్రజలు జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 14*

గురువారం సాయంత్రానికి శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు నీటి రాక 1,72,774 క్యూసెక్కులుగా ఉన్నది. దాంతో ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన డ్యాం26 రేడియల్ క్రస్ట్ ఐదు అడుగుల మేర ఎత్తి 2,36,938 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదల చేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగులకు చేరుకుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.7464 టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 1,540,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా29,516క్యూసెక్కులు, క్రస్ట్ గేట్లు ద్వారా20,3502 క్యూసెక్కులుఎస్ఎల్‌బీసీద్వారా2,400క్యూసెక్కులు మొత్తం నీటి విడుదల 236958క్యూసెక్కులుగా ఉన్నది.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

*పరకాల ఆగస్ట్ 14 (ప్రభాత వార్త)*

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పేర్కొన్నారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని అన్నారు. గురువారం పట్టణం లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాళీ ప్రసాదరావు, సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి భారతీయుడు తమ ఇండ్లపై జాతీయ జెండా ఎగరేయాలని అలాగే ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు, శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగి పోతుందన్నారు. అన్నారు.అందులో భాగంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి

*..చింతపల్లి ఆగస్టు 14ప్రభాత వార్త*

:ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తిని చాటిచెప్పేలా ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఒక్కరి హృదయం స్పందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆగస్టు 15న వేడుకలకు ఘనంగా నిర్వహించాలని కోరారు..ఈ కార్యక్రమంలో కుకుడపు రామకృష్ణ ,గొడుగు శ్రీను ,ఎర్ర వెంకటయ్య, అభినవ్,తదితరులు పాల్గొన్నారు

## నేడే సాయి సన్నిధిలో లక్ష గాజుల పూజ మహోత్సవం

*..చింతపల్లి ఆగస్టు 14ప్రభాత వార్త :*



మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి సాయిబాబా దేవాలయంలో శ్రావణ మాసంలో భాగంగా కనుల పండువగా నేడు లక్ష గాజుల పూజను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ మంచికంటి ధనుంజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయంలో ఉదయం 10 గంటలకు శ్రీ సౌభాగ్యలక్ష్మి పూజా, మహోత్సవ సమాహ్వానం, సుహా సిని పూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమా లను శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం (మెట్కూరి నవీనశర్మ) ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత..

*..చింతపల్లి ఆగస్టు 14ప్రభాత వార్త:*

మండల పరిధిలోని కిష్టారాయని పల్లి గ్రామానికి చెందిన బై సత్తయ్య ఇటీవలే మరణించడంతో గురువారం మృతుని కుటుంబ సభ్యులను భారతీయ జనత పార్టీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సత్తయ్య అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి బీజేపీ నాయకులు కొప్పుల మల్లారెడ్డి పదివేల రూపాయలు, అదేవిధంగా బీజేపీ సీనియర్ నాయకులు గోపిడీ అనీల్ రెడ్డి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసి కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.అనంతరం నర్సింహపురం గ్రామానికి చెందిన అదిమల్ల మల్లయ్య ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబానికి, కొప్పుల మల్లారెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదగిరి, భద్రయ్య, శ్రీశైలం, నరేందర్, పండు, కృష్ణయ్య, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు*

14: పొలంలో మోటార్ ఆన్ చేయడానికి వెళ్లిన రైతు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అనుముల మండలం కొత్తపల్లి గ్రామ శివారులో గురువారం ఉదయం చోటుచేసుకుంది. హాలియా హెడ్ కానిస్టేబుల్ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలం శ్రీరామ్ పల్లి గ్రామానికి చెందిన కూరాకుల లక్ష్మయ్య (45) రైతు కొత్తపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అయితే గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో తన వ్యవసాయ భూమి వద్ద గల మోటార్ దగ్గరికి వెళ్లి ఆన్ చేసే క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీపీఐ నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

*పరకాల ఆగస్ట్ 14 (ప్రభాత వార్త)*

ఈ నెల 20 నుండి 22 వరకు గాజులరామారంలో సిపిఐ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ కార్యవర్గ సభ్యుడు జక్కు రాజ్ గౌడ్ అన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను ఈనెల 20వ తేదీ నుండి 22 వరకు హైదరాబాద్ గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల గ్రామాల సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనసభ్యులు లంక దసరా అశోక్, రైతు నిరంజన్, కుమ్మరి సదనందం తదితరులు పాల్గొన్నారు.